



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 29 డిసెంబర్ 2025

పేజీలు 16


## నగరంలో అనధికారికంగా వెలుస్తున్న బహుళ అంతస్తుల భవనాలు...

కోట్లల్లో నగర పాలక సంస్థ ఆదాయానికి గండి..

కచ్చే చేను మేసినట్టుగా స్థానిక ప్రజాప్రతినిధులు, పాలకవర్గం, అధికార వర్గాల తీరు

ఒత్తిళ్లు తాళలేక దీర్ఘ కాలిక సెలవుపై వెళ్లిన ఏసిపి నీరజాక్షి




# పొలిటికల్ ప్రెజర్..



అయితే.. తెలివి మీరిన భవన నిర్మాణ యజమానులు పన్నులు ఎగ్గొట్టేందుకు స్థానిక కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది తో ములాకత య్యి టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో చక్రం తిప్పడంతో ప్రస్తుతం అనంతనగరంలో నిర్మితమవు తున్న అత్యధిక భవనాలకు సరైన అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నా రని పత్రికలు పతాక శీర్షికన కథనాలు ప్రచురిస్తున్నాయి.

మిగతా 4లో



అరవింద్ నగర్ 47వ సచివాలయ పరిధి మెయిన్ రోడ్ లో సెల్లార్ అనుమతి లేకుండా నిర్మిస్తున్న కేవలం నోటీసులకే పరిమితం అవ్వడం పరిటాల పిప రాజకీయ ఒత్తిడే కారణమని సచివాలయ సిబ్బంది టౌన్ ప్లానింగ్ అధికారులే తెలియజేస్తున్నారు. ఈ బిల్డింగు రూప మెడికల్ స్టోర్ ఓనర్



కంచె చేను మేస్తే.. అచ్చంగా అలాగే ఉంది నగర పాలక సంస్థ స్థానిక ప్రజాప్రతినిధులు.. పాలకవర్గం.. తీరు. ఔను..! ఎవరు అవునన్నా.. ఎవరు కాదన్నా.. ఇది నిష్ఠూర సత్యం. అనంత నగరపాలక సంస్థకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న టౌన్ ప్లానింగ్ విభాగం అత్యధిక శాతం సొంత ప్రయోజనాలు.. రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేసుకుండడంతో అనుమతుల రూపంలో సంస్థకు రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు, మరి ముఖ్యంగా సెల్లార్ ఏర్పాటుకు లక్షలలో రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు

జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఎమ్మెల్యే సురేంద్రబా బును మర్యాదపూర్వ కంగా కలిసి ఎమ్మెల్యేకు ఎస్ఆర్సి కార్యాలయం లో

మిగతా 04

## వైకుంఠ ఏకాదశి వేళ

### అనంతపురంలో ట్రాఫిక్ మళ్లింపు!!

29 సాయంత్రం నుంచి 30 అర్ధరాత్రి వరకు ఆంక్షలు!!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భారీగా భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు నగరంలో

మిగతా 2లో



## ముక్కోటికి ముస్తాబైన

# శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం

- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి
- పట్టణ ప్రజలను కనువిందు చేస్తున్న విద్యుత్ దీప కాంతులు
- ఎన్నడూ లేని విధంగా తిరుమల తరహాలో స్వామివారి దర్శనం
- జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

తాడిపత్రి, మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని పురాతన క్షేత్రమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో ము క్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. దేవాలయంలో స్వామివారిని ఈనెల 30న మంగళవారం ఉత్తర ద్వారంలో దర్శించుకోవడా నికి భక్తులకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆదివారం ఈవో. రామాంజనేయులు, దేవాలయ ఉత్సవా కమిటీ సభ్యులు తెలిపా రు. ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలను జెసి ఫ్యామిలీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలంకరణ కోసం ఏలూరు నుంచి ప్రత్యేక నిపుణుల బృందం తో అలంకరణ చేయించినట్లు తెలిపారు. విద్యుత్ దీపకాంతులతో దేవాలయ ప్రాంగణం శోభిల్లుతుంది. అలాగే పుట్లూరు రోడ్డు సర్కిల్ నుండి

మిగతా 4లో

## బొలికొండ రంగనాథ స్వామి దేవాలయంలో

# నిలువు దోపిడి

### వైకుంఠ ఏకాదశి పేరిట ఈఓ హుకుం..

ఉత్తర ద్వార దర్శనానికి వందల్లో టికెట్లు... రూ.వేలల్లో వసూళ్లు

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.. భక్తజనం..




ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైష్ణవ దేవాలయాల్లో గుత్తి సమీపంలోనే తొండపాడు బొలిగొండ రంగనాథ స్వామి దేవాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. అత్యధికంగా వైశ్యులతో పాటు ఇతర కులస్తులకు కూడా స్వామి వారు ఇంటిదేవునిగా కొంగు బంగారమై ఉన్నారు. స్వామివారి సన్నిధిలో వివాహాలు, కేశఖండన వంటి కార్యక్రమాలు జరపడం అనేక వంశాలకు ఆనవాయితీ. ఇక సమీప గ్రామాల ప్రజలకు స్వామివారే సర్వస్వం.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

03



## ముళ్ళ కంప చెట్లను తొలగించిన ఓబులాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు మళ్ళికేతి తాయప్ప

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం – హీరేహాళ్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ముల్లకంప చెట్లను తన సొంత నిధులతో తెదేపా నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికేతి తాయప్ప జెసిపి తో తొలగించారు.. అనంతరం గ్రామంలో మురుగు, మరియు చెత్తను పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో మురుగును తొలగించేసి శుభ్రం చేయించారు.. ఈ సందర్భంగా ఉన్న సమస్యను సొంత నిధులతో తొలగించడంతో గ్రామ ప్రజలు తాయప్పకు కృతజ్ఞతలు తెలిపారు.. మండల ప్రధాన కార్యదర్శి ( బెలగల బసవరాజు ) బిబిఆర్,, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## 31నే పెన్షన్ల పంపిణీ - టిడిపి నాయకులు



కనేకల్, మేజర్ న్యూస్ : జనవరి 1న న్యూ ఇయర్ సందర్భంగా హాలిడే ఉండటంతో పెన్షన్లను డిసెంబర్ 31వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు తెలుగుదేశం నాయకులైన ఆనందరాజులు, లాలెప్ప, వన్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు అన్ని గ్రామ మరియు వార్డు సచివాలయాల సిబ్బంది డిసెంబర్ 31న లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఏవైనా కారణాల వల్ల మిగిలి పోయిన పెన్షన్లను జనవరి 2వ తేదీన పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జనవరి ఫస్ట్ వేడుకలు జరుపుకునేందుకు వీలుగా డిసెంబర్ 31నే పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

## ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించేందుకే జల్ ఉత్సవ్

### - ఎస్ఎస్ బిఎన్ కళాశాలలో ప్రజా అవగాహన కార్యక్రమం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి గ్రామీణ ఇంటికి సురక్షిత తాగునీరు అందించేందుకే కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ లో భాగంగా



జల్ ఉత్సవ్ ప్రారంభించిందని ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. సరిత పేర్కొన్నారు. జల్ ఉత్సవ్ పై ప్రజా అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని ఎస్ఎస్బి ఎన్ డిగ్రీ కళాశాలలో ఎన్ సిసి క్యాడేట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాడేట్లు మాట్లాడుతూ జల్ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా నీటి సంరక్షణ, సరైన నీటి నిర్వహణ ప్రజల భాగస్వామ్యంపై దృష్టి పెడుతుందన్నారు. రోజువారీ జీవితంలో, ఆరోగ్యం, వ్యవసాయం, మొత్తం అభివృద్ధిలో నీటి ప్రాముఖ్యతను క్యాడెట్లు వివరించారు. జల్ జీవన్ మిషన్ కింద అందించబడే తాగునీటిని సముచితంగా ఉపయోగించడంపై కూడా వారు ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. ఇళ్ళు, బహిరంగ ప్రదేశాలలో నీటి వృధాను నివారించాల్సిన అవసరాన్ని క్యాడెట్లు నొక్కి చెప్పారు. సహజ నీటి వనరులను రక్షించడం నీటి భద్రతను నిర్ధారించడంలో ఎలా సహాయపడుతుందో వారు వివరించారు. విద్యార్థులు , పౌరులు భవిష్యత్ తరాల కోసం నీటిని ఆదా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఎన్ సీసీ అధికారి డాక్టర్ ఎం. మురళి, విద్యార్థులు, ఎన్ సీసీ క్యాడేట్లు పాల్గొన్నారు.

## కళాకారులకు నారాయణస్వామి చేసిన సేవలు మరువలేనివి



అనంతపురం టౌన్ మెజర్ న్యూస్ : గాజుల నారాయణ స్వామి కళాకారులకు చేసిన సేవలు మరువలేమని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని లలిత కళాపరిషత్ లో మాజి కార్యదర్శి గాజుల నారాయణస్వామి వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కార్యదర్శి పద్మజ సీనియర్ కళాకారుడు సంఘాల నారాయణస్వామి మాట్లాడుతూ.. కళాకారులకు ప్రతి ఒక్కటి సహాయం చేస్తూ వారి ఉన్నతి కోసం మాసవారి నాటక ప్రదర్శనలు ప్రారంభించడం జరిగిందన్నారు. నంది నాటకోత్సవం లో పాల్గొనడం శ్రీకారం చేసిన వ్యక్తి అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామ్ గోవింద్ సాగర్, రామిరెడ్డి శీన సుబ్బన్న అస్లాం భాష, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు మండలంలో నాలుగో విడత భూములు రీ సర్వే..

### రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, డి ప్రసాద్.

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని, రైతుల భూములు రీ సర్వే జరుగు,రెవిన్యూ గ్రామాలైన, కమ్మూరు,గోటుకూరు, మరుట్ల గ్రామాల రెవెన్యూ పరిధిలో గ్రామము నందు.జనవరి2 వ తేదీ నుండి,రీ సర్వే జరుగుతున్నందువలన ఆయా గ్రామ రెవెన్యూ విలేజ్ యందు గ్రామ సభల ద్వారా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూములు ఉన్న రైతులుమీ భూములు, హద్దులు కొలతల నిమిత్తం 2రోజులు ముందే మీకు నోటీసులు ద్వార తెలియజేస్తాముని, వారి గ్రామల లో రిసర్వే గ్రూప్ నందు కూడా పోస్ట్ చేస్తాముని రైతుల ప్రతి ఒక్కరూ సమావేశంలోతప్పక హాజరై వారి భు హద్దులు గ్రామ రీ సర్వేటీమ్ కు చూపించాలి కాబట్టి, అలాగే రైతులు మీరు మీ భూమికి సంభందించి గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అందజేయాలని తెలిపారు.



1.పట్టాదారు పాసుపుస్తకాలు నకలూ. 2.అసైన్మెంట్ డి పట్టా నకలు,3.భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు,4. రైతుఫోటో,5.రైతు ఆధార్ కార్డు,6.ఫోన్ నెంబర్ 7.కులం వివరాలు,8.ఒకవేళ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్ ఓ సి. వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ఓసి,రాకుంటే,ఆర్ హెచ్ కాఫీ ఈసీ1956 నుండీ 2025,రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా అధికారులకు అందజేయాలి. గ్రామ సభలు జరిగే రెవెన్యూ గ్రామాలు నేడు అనగా 29 సోమవారం,గోటుకురు 10 గంటలకు, కమ్మూరు మధ్యాహ్నం రెండు గంటలకు, 30వ తేదీ ఉదయం 10 గంటలకు మరుట్ల గ్రామల యందు గ్రామ సభలుకు హాజరుకావాలని రైతులను రీసర్వ్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ ఆయా గ్రామాల రెవిన్యూ పరిధిలోని ప్రజలను పత్రికా విలేకరుల ద్వారా తెలియజేశారు. రైతులు అందురు హాజరు కావలెను అని కోరడమైనది.

## దేవాదాయ భూమి అంటూ అసత్య ఆరోపణలు చేస్తే ఎలా?

**స్థాయిని మరిచి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించడం తగదు**

**పట్టా భూమి అనడానికి మా దగ్గర ఆధారాలు ఉన్నాయ్**

**విశ్వేశ్వర్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి అంటే తెదేపా కి భయమెందుకో**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిని కొందరు తెదేపా నాయకులు పని కట్టుకుని విమర్శిస్తున్నారని, ఆయనను విమర్శించే ముందు తమ స్థాయి ఏమిటో తెలుసుకోవాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, వైకాపా నాయకులు బసవరాజు, డిష్ సురేష్, మూలగిరిపల్లి ఓబన్న సూచించారు. ఆదివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైకాపా నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పార్టీ నాయకులు కౌడికి గోవిందు, ఆయన అల్లుడు జయ కుమార్ మాట్లాడుతూ విడపనకల్లు మండలం వేల్పుమడుగు పొలం సర్వే నంబర్ 141లో 21.05 ఎకరాల భూమికి సంబంధించి తమకు సర్వహక్కులు ఉన్నాయని తెలిపారు. ఆలయ భూమి అనడానికి ఎలాంటి ఆధారాలు చూపకుండా అధికారులను జనార్ధన పల్లి సర్పంచ్ జనార్ధన్ నాయుడు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సర్పంచ్ తమ సొంత భూమిలోకి మమ్మల్ని వెళ్ళనివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని, రాజకీయ ఒత్తిళ్లతో తమ పొలంలోని పంటను తీసుకునేందుకు కూడా పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదని వాపోయారు. పొలాన్ని రాజకీయానికి ముడిపెట్టి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, ఆయన తనయుడు వై ప్రణయ్ రెడ్డి పట్ల చౌకబారు విమర్శలు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్ మాట్లాడుతూ విశ్వేశ్వర్ రెడ్డిది అవినీతిపరుల కొమ్ముకాసే మనస్తత్వం కాదని గుర్తు చేశారు. తెదేపా నాయకులు కుట్రపూరిత రాజకీయాలు మానుకుంటే మేలన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తుల గురించి మాట్లాడే అర్హత తెదేపా నాయకులకు లేదన్నారు. పార్టీ నాయకులు బసవరాజు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామంటే స్వాగతిస్తామని అన్నారు. పంచాయితీ



స్థలాలు కబ్జా చేస్తున్న వారెవరో అందరికీ తెలుసన్నారు. పెన్నహోబిలంలో వేలాలు ఎందుకు వాయిదా పడుతున్నాయో తెదేపా నాయకులే చెప్పాలన్నారు. గత ఏడేళ్ల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. వైకాపా నాయకులు కౌడికి గోవిందు అల్లుడు జయ కుమార్ పట్టా భూమి కొన్నది వాస్తవం కాదా తమరే చెప్పాలని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. డిష్ సురేష్, మూలగిరిపల్లి ఓబన్న మాట్లాడుతూ పోలీసుల ఎదుట రెవెన్యూ అధికారులు పట్టా భూమి అని చెప్పడం నిజం కాదా అని గుర్తు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైకాపా నాయకులు, కార్యకర్తలను వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, భవిష్యత్తులో దీనికి మూల్యం తప్పదని హెచ్చరించారు. టిడిపి నాయకులు తమ స్థాయిని మరిచి విశ్వేశ్వర్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని హితువు పలికారు. హంద్రీనీవా పిల్ల కాలువలను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. సదురు పట్టా భూమి మీద కౌడికి గోవిందు కుటుంబానికి సర్వహక్కులు ఉన్నాయని, నకిలీ డాక్యుమెంట్లు అని సర్పంచ్ జనార్ధన్ నాయుడు చెప్పడం అవాస్తవమని, ఆలయ భూమి అనడానికి ఒక్క ఆధారం చూపితే సరిపోతుంది కదా అని గుర్తు చేశారు. గతంలో వైకాపాలో ఉన్న కొందరు నాయకులు తెదేపా నాయకులను విమర్శించి, ప్రస్తుతం తెదేపా ముసుగులో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, ఆయన తనయుడు ప్రణయ్ రెడ్డిని విమర్శించడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య, జోగి వెంకటేశులు, వడ్డే ఆంజనేయులు, కమ్మటి రామాంజనేయులు, చాబాల సర్పంచ్ జగదీష్, మారిష్, ధనుంజయ, నరేష్, సుంకన్న, గురికాల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేళ

▸▸ మొదటి పేజీ తరువాయి

పలు మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు అమలులోకి తీసుకువస్తున్నట్లు అనంతపురం అర్బన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తెలిపారు. 29/12/2025 సాయంత్రం 5.00 గంటల నుంచి 30/12/2025 అర్ధరాత్రి 12.00 గంటల వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని వెల్లడించారు.
కళ్యాణ్ దుర్గం, బళ్లారి వైపు నుంచి అనంతపురం నగరంలోకి వచ్చే ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు సుభాష్ రోడ్ ,రాజు రోడ్డు మీదుగా శ్రీకంఠం వైపు నుంచి ఆర్టీసీ బస్టాండ్ చేరుకోవాల్సిందిగా సూచించారు.
అలాగే తాడపత్రి వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఎన్టీఆర్ మార్గ్ లేదా చెరువు కట్ట ,కలెక్టరేట్ మార్గం ద్వారా ప్రయాణం కొనసాగించాలని పోలీసులు స్పష్టం చేశారు. భక్తులు, వాహనదారులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. నగరవ్యాప్తంగా అవసరమైన చోట్ల పోలీస్ సిబ్బందిని నియమించి ట్రాఫిక్ నియంత్రణ చేపడతామని అధికారులు తెలిపారు.





## అరకొరగా కుక్కలను పడుతున్న వైనం..

### స్థానిక ప్రజలలో వీడని భయం

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : వీధి కుక్కల స్వైరవిహారం వల్ల ఎంతోమంది కుక్క కాటుకు గురవుతున్నారు. ఈ క్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కుక్కలను పట్టేందుకు ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దింపింది. డివిజన్ ల వారిగా కుక్కలను పడుతున్నామని చెబుతున్నప్పటికీ.. కేవలం రోజుకు అరకొర సంఖ్యలో మాత్రమే కుక్కలను పట్టి తరలిస్తున్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లో వీధి కుక్కల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. ఉదాహరణకు ఆదివారం ఓబుల దేవ నగర్ మెయిన్ రోడ్ లో కొన్ని కుక్కలు పట్టుకొని వెళ్లారు. అయినా ఆ ఏరియాలో ఓ మహిళకి వేలు కొరకి తినేసిన కుక్క తప్పించుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచముఖ ఆంజనేయ స్వామి టెంపుల్ పవిత్ర మార్ట్ ఎదురుగా ఉన్న సందులో కొన్ని కుక్కలు తప్పించుకున్నాయి. ఆ ప్రమాదం నుండి తప్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయినా సిబ్బంది మా వాహనం ఫుల్ అయి ఉందని వెళ్ళిపోయారు. మరొకసారి మిగిలిన కుక్కలని పడితే బాగుంటుంది అని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఈ ఏడాదిలో 43 వేల ప్రత్యేక రైళ్లు నడిపిన రైల్వే..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రస్తుత 2025 సంవత్సరంలో ప్రయాణికుల అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ ఈఏడాదిలో 43 వేల 284 ప్రత్యేక రైలు సర్వీసు లను నడిపిందని రైల్వేబోర్డు వర్గాలు తెలిపాయి. ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయరైల్వేలు 2025లో భారీస్థాయిలో ప్రత్యేకరైలు సేవలను నిర్వహించాయి. సంక్రాంతి పండుగ మొదలు, మహాకుంభమేళా జరిగిన జనవరి 13-ఫిబ్రవరి 28 మధ్య మహాకుంభమేళ సమయంలో 17,340 ప్రత్యేక రైళ్లను నడపడం ద్వారా కోట్లాది యాత్రికుల ప్రయాణాన్ని, రాకపోకలకు సులభతరం చేయడం జరిగిందని,అలాగే హోలీ పండుగను పురస్కరించుకుని మార్చి 01-మార్చి 22 మధ్య 1,144 ప్రత్యేక రైళ్లను ( వీటి సంఖ్య 2024తో పోలిస్తే దాదాపు రెట్టింపు), వేసవి సెలవుల సమయంలో ఏప్రిల్ 01-జూన్ 30 మధ్య 12,417 వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడపడం ద్వారా వేసవి సెలవుల రద్దీని సమర్థంగా నిర్వహించింది. అలాగే మేరీమాత,దసరా, దీపావళి, శబరిమలై,అజ్మీర్, గుల్బర్గా,ఉరుసు ఉత్సవాలు, చత్ పండుగ సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం అక్టోబర్ 01-డిసెంబర్ 31 వరకు 12,383 ప్రత్యేక రైళ్లను నడిపింది. వెరసి మొత్తంగా 2025 ఏడాదిలో 43,284 ప్రత్యేక రైలుసర్వీసులను నడిపినట్లు రైల్వేబోర్డు వర్గాల సమాచారం. ఈ ఏడాది నడిపిన ప్రత్యేక రైళ్ల సంఖ్య పరిశీలిస్తే గత 2024 ఏడాదితో పోల్చితే అధికమే. 2025లో ప్రత్యేక రైలు సేవలను మరింత పెంచడం ద్వారా ప్రయాణికుల రద్దీని అదుపు చేయడం, ప్రయాణికులలో భారతీయ రైల్వేల నిబద్ధతకు నిదర్శనం.

## ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన సన్మానం చేసిన గ్రంథాలయ చైర్మన్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వద్దే వెంకట్ ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వగృహం, బృందావనంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు జిల్లా గ్రంథాలలో చైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ సందర్భంగా. చైర్మన్ వద్దే వెంకట్ మాట్లాడుతూ... పార్టీలో పని చేసిన వ్యక్తులకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అరుదైన గౌరవం దక్కే విధంగా పదవులు కట్టబెట్టాడని, ఎమ్మెల్యే సురేంద్రబాబు సహకారం ఎల్లప్పుడు గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సురేంద్రబాబును జిల్లా గ్రంథాలయ చైర్మన్ వద్దే వెంకట్ విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం, టౌన్ మేజర్ న్యూస్ : స్నేహ బంధాలు రోజురోజుకీ బలహీనమవుతున్న ప్రస్తుత తరుణం లో నాలుగుదశాబ్దాల పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతగానో ఆనంద భరితంగా నిలిచింది. ఆదివారం ఉదయం స్థానిక ఏపీఎన్జీవో సమావేశ మందిరంలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వారి స్నేహబంధాన్ని మరింతగా దృఢపరిచేందుకు స్ఫూర్తిదాయకమైంది. అనంతపురం జిల్లా,గుంతకల్ లోనిఎస్ జె పి హై స్కూల్ 1986- 87 వబ్యాచ్ ఏ సెక్షన్ విద్యార్థు లు తమ రెండవ విడత ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులతోపాటు కొత్తస్నేహితుల పరిచయ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పలువురువక్తలు మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ కలయికల వల్ల ఐక్యత ఏర్పడుతుందని అంతేగాక హృదయపూర్వక ఆనంద భరిత మరియు మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకొనే సదవకాశం కలుగుతుందని తెలిపారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై అందరూ చేరుకొని వారియోగక్షేమాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే పాఠశాలలోనే వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వపు విద్యార్థులలో కొంతమంది ఉన్నత పదవులుఅనుభవిస్తూ వివిధ రంగాలలోనిష్ణాతులుగా



ఉన్నారని పేర్కొన్నారు. మరికొందరు వ్యాపారవేత్తలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఆయా రంగాలలో దినదినాభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. బెంగళూరు, అమెరికా, కర్నూల్, అనంతపురం విజయవాడ, తదితర ప్రాంతాల నుండి పూర్వపు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి సమాజాభివృద్ధికి తమ వంతుగా కృషిచేయాలని ఆకాంక్షించారు. తమకు విద్యాబోధనలు నేర్పిన ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని కొందరు భావావేశాలకు లోనయ్యారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడ కలుసుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రియాజ్ భాష, దాదా ఖలందర్ మహమ్మద్ యాసీన్ , నబి రసూల్ ,నిర్మల రెడ్డి లోకేశ్వరి దేవి సూరయ్య బేగం జయ భారతి అరుణాదేవి వేణు చంద్రశేఖర్ అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత రీ సర్వే పై రైతులకు అవగాహన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల పరిధిలోని బూదిగుమ్మ, అంకంపల్లి మరియు కాలువపల్లి గ్రామంలో రీ సర్వేపై రైతులకు అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా నాల్గవ విడత నందు మండలంలో మూడు గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. ఉన్నత అధికారుల సూచనలు మేరకు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామసభ యందు రైతులకు రీసర్వే యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమైనది. అనంతరం కాలువపల్లి గ్రామంలో అధికారులు రైతులు, ప్రజలు రీ సర్వేపై అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, మండల సర్వేయర్ ప్రభాకర్, విఆర్ఓ మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### బొలికొండ రంగనాథ స్వామి దేవాలయంలో నిలువు దోపిడి...

(మొదటి పేజీ తరువాయి)

మరి ఇంత విశిష్టత కలిగిన తొండపాడు రంగనాథ స్వామి దేవాలయం ఇప్పుడు కొందరి స్వార్థపరుల చేతుల్లో నిలువు దోపిడికి కేంద్రంగా మారుతోందన్న ఆరోపణలు గ్రామస్తుల నుండి బలంగా వినిపిస్తున్నాయి. మరి ముఖ్యంగా ఇక్కడ ఈవో గా బాధ్యతలు స్వీకరించిన మహిళ అధికారిని తీరు పట్ల మరిన్ని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ అర్చకుల విషయంలో కూడా ఆమె దురుసు ప్రవర్తన తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది. వాస్తవానికి పుష్య మాసంలో భక్తుల తాకిడి పెద్దగా ఉండదు. అయితే.. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే సకల శుభాలు చేకూరుతాయని ప్రతీతి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు పదివేల మందికి పైగా భక్తజనులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని అంచనా. మరి అంతమంది భక్తులు వస్తున్న నేపథ్యంలో సకల ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సింది పోయి.. ఇతర వ్యవహారాలపైనే ఈఓ మేడం దృష్టి సారించడం గ్రహనీయం. మరి ముఖ్యంగా ఇదివరకు ఎప్పుడూ లేని రీతిలో ఉత్తర ద్వారా దర్శనాలకు టికెట్ల రూపంలో వేలాది రూపాయలు వసూలు చేయడం పట్ల సాధారణ భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా ఇంటి ఇలవేల్పు అయినా రంగనాథ స్వామిని దర్శించుకునేందుకు ఎందుకు అనవసరపు ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే టికెట్ల విధానాన్ని రద్దుచేసి, యధావిధిగా స్వామివారి ఉచిత దర్శనం కొనసాగించాలని భక్తజనులతో పాటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ ఓ మేడం వ్యవహార శైలి పట్ల కూడా వారి ఆక్షేపణలను జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు..

### చిన్న హోతూర్ విద్యార్థిని ఆర్ భార్గవి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న హోతూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్ భార్గవి జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పి.డి ప్రభాకర్ తెలిపారు. ఆదివారం జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఆర్. భార్గవిని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పిడి ప్రభాకర్ మాట్లాడుతూ డిసెంబర్ 19, 20, 21వ తేదీలలో ప్రకాశం జిల్లా పంగులూరులో జరిగిన అండర్ 18 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఆర్ భార్గవి ఉత్తమ క్రీడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 31వ నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఆర్ భార్గవి ఎంపిక కావడం గొప్ప విషయమని కొనియాడారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఆర్ భార్గవిని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, పిడి ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## శ్రీ రంగాపురంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురంలో మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజర్ సొసైటీ రాయదుర్గం, ఆధ్వర్యంలో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ అరుణ పాల్గొనగా ఎస్ఓపి మీటింగ్ స్టేక్ హోల్డర్స్ తో కలిసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు తిప్పేస్వామి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనగా, వారికి మాస్ ఎడ్యుకేషన్ వారు అందిస్తున్న సర్వీసులు గురించి తెలిపారు. వారందిస్తున్న సర్వీసులు సుఖవ్యాధులు, ఎచ్ ఐ వి /ఎయిడ్స్, టీ బి, డ్రగ్, టోల్ ఫ్రీ-1097, యాక్ట్-2017, వివక్షత, టి ఐ 6 సూత్రాలు గురించి క్లుప్తంగా వివరించడం అలానే వారికీ సోషియల్ బెనిఫిట్స్ గురించి కూడ మాస్ సంస్థ సపోర్ట్ అందిస్తుందన్నారు. అలాగే మన ఆరోగ్యం పట్ల చిన్న పాటి సుఖవ్యాధులు ఉండే వారు జాగ్రత్త పడి వెంటనే ట్రీట్మెంట్ తీసుకుని వారు వాళ్ళ ఫ్యామిలీ ఆరోగ్యంగా ఉండాలి అని, లేదంటే వచ్చే అనారోగ్యాల వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ఏ ఎన్ ఎం నాగమణి, ఔట్రీచ్ వర్కర్స్ సుధా, పరమేశ్వర, లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త సునీత, పీర్ ఎడ్యుకేటర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటా పురస్కారం అందుకొన్న అప్పిరెడ్డి హరినాథరెడ్డి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : తెలుగు భాషా సాహిత్యరంగాలలో కేంద్రంగా అనంతపురం కేంద్రంగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న సేవలకు గాను అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవార్డును శనివారం సాయంత్రం ఆటా వేడుకలు సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటా అధ్యక్షులు చల్లా జయంత్, బోర్డు మెంబర్స్ సతీష్ రెడ్డి, మురిరెడ్డి , శ్రీకాంత్ , సాయినాథ్ తదితరుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న సాహితీ పరిశోధన, కార్యక్రమాల నిర్వహణను అభినందించారు. ఈ సందర్భంగా ఆటా పత్రిక అమెరికా భారతికి లిటరరీ కో ఆర్డినేటర్ గా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిని ప్రకటించారు.

## ఎస్ఐను కలిసిన టిడిపి నాయకులు.



కుందుర్పి (మేజర్ న్యూస్) కుందుర్పి మండల నూతన ఎస్ఐ మహేష్ ను పలువురు టిడిపి నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కుందుర్పి మాజీ సర్పంచ్ పెద్ద నరసింహప్ప,టీడీపీ ఎస్సీసెల్ నాయకులు వెట్టి హనుమంత రాయుడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరాములు ఏళ్లచింత శివారెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,మల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం ఎంపీని కలిసిన దేగల కృష్ణమూర్తి



శింగనమల,మేజర్ న్యూస్ : విజయనగరం పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కలిశెట్టి అప్పలనాయుడుని బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల క్రిష్ణమూర్తి తెలియజేశారు. అనంతరం శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు.



## ముక్కోటికి ముస్తాబైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం

▸▸ మొదటి పేజీ తరువాయి

దేవాలయం వరకు, అలాగే ఎల్లనూరు రోడ్డు సర్కిల్ నుండి దేవాలయం వరకు రోడ్డు పొడవునా ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్ దీపాలు ఏర్పాటు. పట్టణ ప్రజలను విద్యుత్ దీపకాంతులు ఏర్పాటు కనువిందు చేస్తున్నాయి.

**తిరుమల తరహాలో స్వామివారి దర్శనం**

తిరుమల తరహాలో భక్తులకు చింతల వెంకటరమణ స్వామి దర్శనం కల్పిస్తున్న ట్లు ఈవో రామాంజనేయులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి, అమ్మవార్ల అలంకరణ, దేవాలయం అలంకరణ కోసం బెంగళూరు, చెన్నై, తమిళనాడు, తిరుపతి నుండి ప్రత్యేక పుష్పాలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని సంకల్పించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

**స్వామివారికి వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మంగళవారం చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు మురళి అయ్యంగార్ తెలిపారు. అనంతరం ఉ9గం, నుండి గరుడ వాహనం పై పట్టణ పురవీధుల్లో విహరిస్తారని అన్నారు. అలాగే పట్టణంలోని రెడ్డివారిపాలెంలో ఉన్న కోదండ రామస్వామి దేవాలయం లో స్వామివారి శిష్యులు ఉడయవార్లు రామానుజన్ ఆచార్యులు ఉన్నట్లు తెలిపారు. ఈ రామానుజచార్యులు, చింతల వెంకటరమణ స్వామిని దర్శించుకోవడానికి రావడం జరుగుతుందన్నారు.వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని దర్శించుకున్నట్లయితే మోక్షాన్ని ప్రసాదిస్తారని తెలిపారు. కావున తాడిపత్రి ప్రాంత ప్రజలు స్వామిని దర్శించుకుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## ఎమ్మెల్యే మనవడు జన్మదిన వేడుకల్లో మంత్రి సవితమ్మ



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు ముద్దుల మనవడు త్రయాక్ష్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి సవితమ్మ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహం బృందావనం నివాసంలో ఎమ్మెల్యే తనయుడు యశ్వంత్ కుమారుని జన్మదిన వేడుకల్లో మంత్రి పాల్గొని త్రయాక్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు కలిసి అల్పాహార కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అమిలినేని త్రయాక్ష్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం, ఎమ్మెల్యే ఆహ్వానం ఈ శుభ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు

▸▸ మొదటి పేజీ తరువాయి



జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఘన సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఆర్సి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి కి ఎమ్మెల్యే సురేంద్ర బాబు, ఎస్ ఆర్ సి చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, టిడిపి యువనాయకు లు ధర్మతేజ, జిల్లా నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపి, ఎమ్మెల్యే బృందం వారికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూలు నాగ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం అధిష్టానం అపూర్వ మైన బాధ్యత అప్పగించిందని, పార్టీ ప్రతిష్టకు, పార్టీ బలోపేతానికి జిల్లాలోని ఎమ్మెల్యేల సహాయ సహకారాలు తీసుకొని ముందుకు వెళ్తారని, ఎమ్మెల్యే సురేంద్రబాబుతో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పేర్కొన్నారు.

# నిర్లక్ష్యం కొండంత.. పనులు గోరంత

**ఆన్లైన్లో చలానా కట్టి ఏడు నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**

**అనేక ఫిర్యాదులు వస్తున్న మారని డి 2 రఘునాథ్ తీరు**

**విద్యుత్ స్తంభం మార్చకపోవడంతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణం**

**విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్నాయి మార్చండి అంటూ వేడుకుంటున్న కదలని విద్యుత్ అధికారులు !**



> కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి తీర్చండి అని వేడుకుంటున్న వారు కదలరు. విద్యుత్ తీగలు చేతికందేంత ఎత్తులో ఉన్నాయి మార్చండి అని కోరిన వినరు. విద్యుత్ స్తంభాలు కొత్తవి కావాలి అని చెప్పినా పట్టించుకోరు. చలానాలు కట్టి నేలలు గడుస్తున్న వారు కదలరు. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నా వీరిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. వివరాల్లోకి వెళ్తే..

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :

**అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణం :**

గుంతకల్ పట్టణంలోనే హంపయ్య కాలనీలో సెకండ్ బోర్డ్ దగ్గర ఉన్నటు వంటి అశోక్ కుమార్ అనే వ్యక్తి నూత నంగా ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. అది ప్రస్తుతం టాప్ లెవల్ వరకు వచ్చింది. అది కొంచెం వేస్తే ఇంటి నిర్మాణం పూర్తవుతుంది. అయితే ఆ ఇంటి పైనే విద్యుత్ తీగలు చేతికి అందేంత ఎత్తులో కిందకు వేలాడుతున్నాయి. అయితే విద్యుత్ స్తంభాన్ని మార్చి కిందకు వేలాడుతున్న తీగలను తొలగించాలని కొన్ని నెలల కిందట అధికారులను సంప్రదించాడు. అయితే వారు కొంత అమౌంట్ చలానా కట్టాలని చెప్పడంతో ఈ సంవత్సరం 6 వ నెల 16వ తేదీన రూ. 17వేలను ఆన్లైన్లో చెల్లించాడు. అయితే ఏ విద్యుత్ సమస్య అయినా ఆన్లైన్లో అమౌంట్ కట్టిన తర్వాత వంద రోజులలోపు ఆ పనిని పూర్తి చేయాల్సి



ఉంది. అయితే చలానా కట్టి ఏడు నెలలు గడుస్తున్న అధికారులు ఇంతవరకు పట్టించుకో వడం లేదు. వారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంటి నిర్మాణం ఆగిపోయింది త్వరగా పనులు చేయండి అని డీ 2 రఘునాథుని వారు వేడుకున్న ఇతను స్పందించడం లేదంటూ వారు శనివారం కార్యాలయం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఇతనిపై చర్యలు తీసుకోవాలని, క్రిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని వారు వేడుకుంటున్నారు. ఈ విషయంపై విద్యుత్ డి2 ఏఈ రఘునాథ్ ను వివరణ కోరగా ఆన్లైన్లో నగదు చెల్లించిన మాట వాస్తవమేనని, విద్యుత్ స్తంభాన్ని మార్చాలని గుంత తీసిపెట్టామని రెండు రోజుల్లో పనులు చేస్తామని వివరణ ఇచ్చారు.







**61 సచివాలయ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బిల్డింగ్ ఈ బిల్డింగ్ కు సెల్లారా అనుమతి ఉందా? ఈ బిల్డింగ్ ఉన్న సెల్లారా మినీ సెల్లారా సచివాలయ పొంతన లేని సమాధానం**

## పొలిటికల్ ప్రెజర్...

కోపం.. అన్నట్టుగా మారింది అనంత నగర పాలక సంస్థలోని వ్యవహారం. వైసిపి ప్రభుత్వం లో ఉన్న సమయంలో వారి పాలకవర్గంలోనే అనేక బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు ప్రారంభమ య్యాయి. ఇప్పుడు అవి పూర్తి అయ్యే స్థాయికి వచ్చాయి. ఈ క్రమంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ వారు అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేస్తే.. నగరపాలక సంస్థ పాలకవర్గాన్ని కాదని మీరు ఎలా తొలగిస్తారని టౌన్ ప్లానింగ్ అధికా రులపై ప్రస్తుత వైసిపి పాలకవర్గ సభ్యులు, మరి ముఖ్యం గా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు ముగ్గురు కార్పొరేటర్లు టౌన్ ప్లానింగ్ అధికారులపై దూషణ పర్వానికి దిగడంతో దిక్కుతోచని స్థితిలో వారు ఉండిపోయారు. పొలిటికల్ ప్రజర్ అధికం కావడంతో ఏపీసీ నీరజాక్షి దీర్ఘకాలిక సెలవు పై వెళ్లారు. నగరంలో నిర్మితమవుతున్న పూర్తి అనుమతులు లేని, రాజకీయ సిఫార్సులు ఉన్న భవనాల ఛాయా చిత్రాలను ఈ కథనంలో ఫోటో రైటప్ ల ద్వారా వివరించడం జరిగింది. మరి ఇప్పటికైనా నగరపాలక సంస్థ తప్పించుకునేందుకు తెచ్చుకున్న ఉత్తర్వులను సాకు గా చూపకుండా కఠిన చర్యలు తీసుకొని నగరపాలక సంస్థ ఆదాయానికి బాటలు వేస్తారా..?

**హౌసింగ్ బోర్డ్‌లో మెయిన్ రోడ్ లో నిర్మిస్తున్న ఓ ఆసుపత్రి భవనం సెల్లార్ పర్మిషన్ లేకుండా పనులు చేస్తుంటే రాజకీయ ఒత్తిడి వల్ల అటువైపు కన్నెత్తి చూడలేక పోతున్నామని టౌన్ ప్లానింగ్ అధికారులే చెబుతున్నారు**

**23వ సచివాలయ పరిధిలో సెల్లార్ అనుమతి లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తు బిల్డింగ్ నిర్మాణం పొలిటికల్ ప్రెజర్ తో ఎటువంటి చర్యలు తీసుకోకుండా కామ్ గా ఉన్న సచివాలయ సిబ్బంది టౌన్ ప్లానింగ్ అధికారులు**

▸▸ మొదటి పేజీ తరువాయి

### దీర్ఘకాలిక సెలవు పై ఏసీపీ నీరజాక్షి..

కరవమంటే కప్పకు కోపం.. వదలమంటే పాము కు







**30 సచివాల పరిధిలో సాయి నగర్ లో నిర్మిస్తున్న సెల్లార్ పర్మిషన్ లేకుండా అదనపు అంతస్తు నిర్మించిన పట్టించుకోని అధికారులు సాయినగర్‌లో ఓ హాస్పిటల్**





# ఘనంగా ముగిసిన తేజోత్సవ వేడుకలు..

- పోటి ప్రపంచంలో క్రమశిక్షణ.. కృషి.. పట్టుదలే ముఖ్యం..
- విద్యార్థులకు పిలుపునిచ్చిన ముఖ్య అతిథులు...
- గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా తేజా విద్యా సంస్థలను స్థాపించాము.. డైరెక్టర్ తేజస్వర రెడ్డి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. అలరించిన విద్యార్థుల నృత్యాలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లాలోని ప్రముఖ తేజ జూనియర్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు సందర్బంగా నిర్వహించిన తేజోత్సవ 2025 న అనంతపురం లోని తేజ జూనియర్ కాలేజీ లో ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పి మల్లికార్జున వర్మ, ఏసీబీ డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి, సీఐ ప్రతాప్ రెడ్డి, ఎస్సై రాంబాబు, చిన్నారి హాస్పిటల్ అబ్బా టీవీ అధినేత డాక్టర్ హరి ప్రసాద్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నరసింహ రెడ్డి, మాజీ బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సి ఆర్ ఐ టి విద్యా సంస్థల అధినేత చిరంజీవి రెడ్డి, ఆర్డిటి డైరెక్టర్ లు రాజశేఖర్ రెడ్డి, రఫీక్, హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఏఎస్పి మల్లికార్జున వర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాలలోనూ ప్రతిభను ప్రదర్శించినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో క్రమశిక్షణ, కృషి, విలువలు విద్యార్థులకు అత్యంత అవసరమని, లక్ష్యాన్ని సాదించాలి అంటే సమయం సరిగా ఉపయోగించుకోవాలి అని సమయం యొక్క విలువలను ఉదాహరణలతో వివరించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, దేశభక్తి గీతాలు, సామాజిక సందేశాత్మక నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు, అతిథుల ప్రశంసలను అందుకున్నాయి. కార్యక్రమంలో ఏసీబీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్థ ప్రతి విద్యార్థి సంస్కారవంతంగా విలువలతో కూడిన విద్య ను అభ్యసించాలని తెలిపారు. తేజ జూనియర్ కాలేజీ డైరెక్టర్ తెజేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. సంస్థ స్థాపన నాటి నుంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు దేశ భక్తి, తల్లితండ్రుల పట్ల గౌరవం, విద్య యొక్క గొప్ప తనాన్ని, పోటీ పరీక్షల్లో సమయ పాలన గురుంచి చక్కని ఉదాహరాణాలతో విద్యార్థులకు వివరించి ఉత్తేజపరిచారు. అనంతరం విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకుల కృతజ్ఞతలతో వార్షికోత్సవ వేడుకలు సంబరంగా ముగిశాయి.








## పదోన్నతి పొందిన కదిరి డిపో ఉద్యోగులకు సన్మానం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోనిఆర్టీసీ డిపో ఎడిసి లుగా పనిచేయుచున్న బి.ఉత్తన్న, సాయి నాథ్ లకు ట్రాఫిక్ ఇన్-స్పెక్టర్ గ్రేడ్ 3లుగా, జూనియర్ అసిస్టెంట్ గా పనిచేయు చున్న.సుబ్బారెడ్డి కి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు. వారిని కదిరి డిపో కే కేటాయించి నందులకు గాను ఆదివారం పదోన్నతి పొందిన వారికి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి లు చేసిన విశేష కృషి వలన నేడు కదిరి డిపో నందు పెద్ద ఎత్తున పదోన్నతులు లభించిందన్నారు. పదోన్నతులు పొందిన తదుపరి భాద్యతతో ఉద్యోగాలు నిర్వహించి, ఉద్యోగులకు సంస్థకు మంచి పేరు తేవాలని నాయకులు హరి మోహన్ తెలిపారు. తమకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, అసోషియేషన్ నాయకులు సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ, డిపో నాయకులు బైరిశెట్టి, రామక్రిష్ణ, అశ్వర్థమయ్య, శ్రీనివాసులు, సురేంద్రరెడ్డి, బాలు నాయక్, రామయ్య, సలీం బేగ్, అంజినప్ప, నాగమునెప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు కేబసవన్నపల్లి విద్యార్థుల ఎంపిక

### కర్నూలులో 29, 30 తేదీలు జరిగే పోటీలలో ఆరుగురు పాల్గొంటారు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:-** రూరల్ మండలం కిరికిర గ్రామపంచాయతీ కే.బసవన్నపల్లి ఉన్నత పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే హెచ్ రవీంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కే.సురేష్ కుమార్, అరుణ ఈ విషయాన్ని తెలిపారు. బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థులు యువరాజ్, వెంకటేశ్, 8వ తరగతి విద్యార్థులు విజయ్ కుమార్, రిహాన్ ఎంపికయ్యారు. బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థినులు ప్రవల్లిక, అమ్లుజా ఎంపికైనారు. వీరు ఈ నెల 29, 30 తేదీలు కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరి ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల సంఘం అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థుల ఎంపికకు పూర్వ విద్యార్థుల సంఘం క్రీడా పరికరాలు, సహాయ సహకారాలు అందించారన్నారు.

## ప్రధాన మంత్రి మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డు అందుకున్న అశోక్ కుమార్

**హిందూపురం మేజర్ న్యూస్: -** స్థానిక పట్టణానికి చెందిన విశ్వం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అశోక్ కుమార్ కు జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి మోడీ విజన్ ఆఫ్ భారత్ 2025 పురస్కారం అందుకోవడం జరిగింది. హైదరాబాద్ లోని ప్రేకాసి మినీ హాల్లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ సినిమా దర్శకులు రేలంగి నరసింహారావు ,మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు దేవులపల్లి పవన్ చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారం అందుకొన్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో సామాజిక,విద్య, రక్తదానాలు వివిధ రకాల సంఘ సేవా కార్యక్రమాలు విద్యారంగంలో శిక్షణ తరగతులు నిర్వహించడం, అనాధ వృద్ధశ్రమం ద్వారా ఎంతో మందికి వసతి భోజనం ఏర్పాటు చేయడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మనం ఫౌండేషన్ చైర్మన్ డా. చక్రవర్తి ఈ అవార్డుకు ఎంపిక చేసి సన్మానం చేసారన్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవం లో శివ కుమార్, హైకోర్టు అడ్వకేట్ రామమూర్తి,అమ్మ ఐ అండ్ బాడీ డొనేషన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుత్తా జ్యోష్ణ,జే వి భాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రస్తుతం హిందూపురంలో కూడా మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనసాగిస్తామన్నారు.




# భక్తిశ్రద్ధలతో ఇజితిమా ప్రార్థనలు




**కదిరి, మేజర్న్యూస్ :** పవిత్ర ఇజితిమా ప్రార్థనలను లక్షలాది మంది ముస్లిం సోదరులు నిర్వహించారు. పట్టణ సమీపంలోని సున్నపుగుట్టతండా వద్ద విశాలమైన స్థలంలో ఈ నెల 27,28 తేదీల్లో (రెండురోజుల)పాటు వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన ముస్లిం సోదరులు ఇజితిమా ప్రార్థనలు పాల్గొనడం జరిగింది. కదిరినియోజకవర్గంలోని ముస్లిం సో దరులు, అనంతపురం,ధర్మవరం, మదనపల్లి,రాయచోటి, బెంగుళూరు తదితర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు ఇజితిమా ప్రార్థనల్లో పాల్గొనడం జరిగింది. లక్షలాది మంది సోదరులు ప్రార్థనలలో పాల్గొనగా..ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కదిరి ప్రాంతంలో ఇజితిమా ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఇజితిమా ప్రార్థనలు నిర్వహించడం వల్ల ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలు, ఆయారోరాగ్యాలతో గడపాలని, పంటలు బాగా పండాలని అల్లాను వేడుకోవడం జరిగింది. లక్షలాది మంది ముస్లిం సోదరులు ఆదివారం ఉదయంనుంచి రాత్రంతా ప్రార్థనలు నిర్వహించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇజితిమా ప్రార్థనల కోసం తరలివస్తున్న ముస్లిం సోదరుల కోసం ప్రత్యేకంగా ఉచితంగా బస్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఇజితిమా ప్రార్థనల కోసం అన్ని వసతులు కల్పనకై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారంరోజుల ముందే తగిన చర్యలు చేపట్టడం జరిగింది. లక్షలాది మంది ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాల పార్కింగ్‌తో పాటు ప్రతి ఒక్కరూ తిరిగి వారి గ్రామాలకు సాఫీగా చేరుకోవాలని ఎమ్మెల్యేతో పాటు పోలీసులు ఆకాంక్షించారు. కాగా ఆదివారం రాత్రితో ఇజితిమా ప్రార్థనలు ముగియడం జరిగింది. ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఉచితంగానే భోజన వసతిని కల్పించారు.

## గ్రామీణ ప్రాంత మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ విజయ్ కుమార్

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ఆదివారం రాత్రి పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, నల్లమాడ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళలు, యువతి, యువకుల తో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులను ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ముఖ్యంగా ఆడపిల్లల పట్ల జాగ్రత్త పడాలన్నారు. అదేవిధంగా చిన్న చిన్నతగాదాలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. సైబర్ మోస లకు మోసపోకుండా, అలాగే తాగి వివాదాలు ఎల్లకూడదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన పై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఆడపిల్లల విషయంలో ఎవరిని నమ్మకూడదన్నారు. ఈ మధ్యకాలంలో గొలుసు చోరీలు అధికమవుతున్నాయి.



వాటిపట్ల వృద్ధులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండి శాంతియుతంగా గ్రామాల్లో సహజీవనం చేసుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు స్థానిక పోలీసులకు తెలియజేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జునరెడ్డి, పోలీసులు, గ్రామస్తులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# సంతోషంలోనే కాదు.. కష్టాల్లోనూ తోడుగా నిలిచేదే స్నేహం

**.పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికలో మహత్తర ఘట్టం..**
**స్నేహితుడికి 90వేల రూపాయలు ఆర్థిక సాయం**
**చేసిన పూర్వ విద్యార్థులు..**





రామగిరి మేజర్ న్యూస్: స్నేహమంటే సంతోషాన్ని పంచుకుంటూ కష్టాల్లో తోడుగా నిలుస్తుంది అనేది అక్షర సత్యం. ఆదివారం రామగిరి మండలంలోని కుంటిమద్ది గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005- 2006 వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల కలయిక అంటే అందరూ ఒకచోట చేరి సంతోషాన్ని పంచుకోవడం అనేది మనకు తెలుసు కానీ కుంటిమద్దిలో జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వకలియకలో ఒక మహత్తర ఘట్టం మనసుని ఆకట్టుకుంది. వివరాల్లోకెళితే ఆదివారం 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని అనేక జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే వారితో పాటే చదువుకున్న కుంటిమద్దికి చెందిన నరేష్ కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు ఈ పరిస్థితిని తెలుసుకున్న స్నేహితులు అందరూ ఆయనను పరామర్శించి 90 వేల రూపాయలను అందరూ కలిసి తమ స్నేహితునికి అందజేశారు. స్నేహమంటే సంతోషాన్ని పంచుకోవడమే కాకుండా నిజమైన స్నేహితుడు దారి చూపే దీపం వంటివాడు అని వారు నిరూపించారు. వారి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాలు అయినా కూడా గురువుల్ని గుర్తుపెట్టుకుని ఇలాంటి మహత్తర కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు, అలాగే స్నేహితుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకొని సహాయం చేయాలని విద్యార్థులంతా కలవడం చాలా ఆనందకరమని, భవిష్యత్తులోమీరందరూ ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఇలాగే సహాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు నారాయణప్ప, ఓబులేసు, సురేష్, రామాంజనేయులు, పద్మావతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:–** నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్యను ఆదివారం పలువురు వైసీపీ మండల అబ్జర్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు అబ్జర్వర్లుగా నియమితులైన నాయకులు అనంతపురంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో రంగయ్యను కలిసి, తమకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.తలారి రంగయ్యను కలిసిన వారిలో కంబదూరు రూరల్ అబ్జర్వర్ దొడగట్ట నారాయణ, కళ్యాణదుర్గం అబ్జర్వర్ జె సోమనాథ్ రెడ్డి, కంబదూరు టౌన్ అబ్జర్వర్లు కోనాపురం గంగాధర, పి. చంద్రశేఖర్ రెడ్డి, కుందుర్పి అబ్జర్వర్ ములకనూరు తిమ్మరాయుడు, బ్రహ్మసముద్రం అబ్జర్వర్ బోయ గణేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం అబ్జర్వర్లు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో, సమిష్టిగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ బలో పేతానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి అబ్జర్వర్లు వారధిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధన సాధ్యం

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటించారు. ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారులను, డ్రైనేజీ కాలువలును పరిశీలించారు. డ్రైనేజీలలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, తదితర వ్యర్థాలుతో నిండి, దుర్గంధమయంగా ఉండటాన్ని గమనించారు. అలాగే రహదారుల పై చెత్తచెదరాలతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. డ్రైనేజీలు, పరిసర ప్రాంతాల్లో శుభ్రత పరచాలని సంబంధించిన అధికారులను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ డ్రైనేజీలు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రతగా ఉండేందుకు ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. డ్రైనేజీలు లో ఘన పదార్థాలు, ప్యాకెట్లు, ఆకు కూరల పుల్లలు, తదితర చెత్తను వేయకుండా, చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు చెత్తను అందజేయాలని కోరారు.అలాగే రహదారుల్లో ఉన్న కిరాణా, టిఫిన్ సెంటర్లలో, ఇతర షాపుల వద్దకు నేరుగా ఎమ్మెల్యే వెళ్ళి, తప్పనిసరిగా డస్ట్ బిన్ లను ఉపయోగించాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రతలో ప్రజల సహకారం,భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర స్వచ్చంధ్ర సాధన సాధ్యం అవుతీందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలియజేశారు.

# ఎమ్మెల్యే చొరవతో మంచినీటి బోరు సౌకర్యం

**- పుష్కలంగా నీరు పడడంతో ఆనందమే వ్యక్తం చేసిన గ్రామస్తులు**



తనకల్లు ,మేజర్ న్యూస్:తనకల్లు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి తండాలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో ఉన్న ఒక్క మంచినీటి బోరు ద్వారా రెండు తాండాలకు సరిపడా నీరు అందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు.ఈ సమస్యను గ్రామస్తులు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామంలో తాగునీటి కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం అధికారులు రెడ్డివారిపల్లి తండాలో కొత్తగా బోరు వేయగా పుష్కలంగా నీరు పడ్డాయి. దీంతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.తమ సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు, అలాగే కృషి చేసిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తులతో కిటకిటలాడిన నసనకోట ముత్యాలమ్మ ఆలయం



రామగిరి మేజర్ న్యూస్ రామగిరి మండలంలో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ తల్లి దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలను నిర్వహించి భక్తులకు మనోహరంగా కనిపించింది. అమ్మవారికి సరిహద్దు కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడం విశేషం.. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## యాదవ ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిన యాదవులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో ఆదివారం జరిగిన యాదవ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి గోరంట్ల మండలంలోని యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో యాదవ కులస్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పట్టణంలోని కదిరి రోడ్డులో గల పెట్రోల్ బంకు వద్ద నుండి గుమ్మయ్యగారి పల్లి క్రాస్ వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీగా నిర్వహించారు. అనంతరం అన్ని గ్రామాల నుండి యాదవ కులస్తులు ర్యాలీగా తరలి వెళ్లారు. యాదవులకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి దేవ నరసింహప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్, బాలాజీ యాదవ్, నాగరాజు యాదవ్, గోపాల్ యాదవ్, పెద్ద ఎత్తున యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన జిల్లా కురుబ సంఘం నాయకులు



**గార్లదిన్నె మేజర్‌న్యూస్** అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర మంత్రి సవితమ్మని అనంతపురం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణ ఆధ్వర్యంలో కురుబ సంఘం నాయకులు కురువ ఉద్యోగ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య కురువ సంఘం నాయకులు దుప్పటి ఈశ్వరయ్య తగరగుంట కృష్ణమూర్తి బ్యాల నాగేంద్ర నీలపాల రాజగోపాల్ ఎస్ కే మల్లికార్జున గవ్వల రామకృష్ణ డీకే రామాంజనేయులు ఉద్యోగ సంఘం నాయకులు పెనికలపాటి జనార్ధన్ ఎండి నాగభూషణం వివిధ సంఘాల నాయకులు కూడా పాల్గొని మంత్రిని సన్మానించడం జరిగింది.

## జనవరి 1న ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** కొత్త ఏడాది జనవరి 1వ తేదీన గుంతకల్ జి.కొట్టాలోని ముత్యాలమ్మవ్వ ఆలయం నుండి ఆంజనేయస్వామి వేషధారణలో ముత్యాల గంగరాజుస్వామి పాదయాత్రగా కసపురం ఆంజనేయస్వామి ఆలయంకు వెళ్తున్నట్లు తెలిపారు.భక్తులు అంత ఆంజనేయస్వామి జెండాను చేతపట్టుకుని పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంజనేయస్వామి వేషధారణలో రాతి గుండు ఎత్తి తన భక్తిని గంగరాజుస్వామి చాటుకోనున్నారు. అంజనేయస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని, శుభం చేకూ రాలని ఆయన ఆకాంక్షించారు.

## సవారమ్మ జాతరకు మాజీ ఎంపీని ఆహ్వానించిన వైసిపి నాయకులు




కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :: జనవరి నెల 7వ తేదీన గ్రామదేవత ఎన్నో సంవత్సరాల తర్వాత సవారమ్మ దేవి జాతరకు మాజీ ఎంపీ తలారి రంగయ్యను మండల వైసీపీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కుందుర్పి మండల కన్వీనర్ హనుమంతరాయుడు, బెస్తరపల్లి సర్పంచ్ ఓబులేసు, మాజీ సర్పంచ్ హనుమేశప్ప, విజయ్ కుమార్ ఎనుముల దొడ్డి సర్పంచ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు కళ్యాణ్ దుర్గం వైసీపీ ఇన్చార్జ్, మాజీ ఎంపీ తలారి రంగయ్యను జాతరకు ఆహ్వానం పలికారు.

## నేడు పుట్టపర్తిలో
# రెవెన్యూ క్లినిక్ ప్రారంభం

### జనవరి 2 నుంచి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు సులభంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రెవెన్యూ క్లినిక్" కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నేడు ప్రారంబిస్తున్నామని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్యక్రమ ఏర్పాట్ల గురించి జిల్లాలోని రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో ఆదివారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నందు దిశా నిర్దేశం చేసారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా %-% అడంగల్ సవరణలు, మ్యుటేషన్,1బి మంజూరు , పట్టాదారు పాసు పుస్తకాలు, అసైన్మెంట్ సమస్యలు , చుక్కల భూమి , ఎస్ ఇ సి 22%గా% తెలగింపు , ఇంటి స్థల మంజూరు, రస్తా సమస్యలు , భూ సేకరణ చేసిన భూములకు నష్టపరిహారం , స్మసాన సమస్యలు , సర్వే కొలతలు , జాయింట్ ఎల్పిఎం వంటి భూమి సంబంధిత సమస్యలకు డివిజినల్ వారిగా కౌంటర్లను ఏర్పాటు చేసి సాధ్యమైనంతవరకు అదే రోజు పరిష్కారం చూపించాలన్నారు.రెవిన్యూ క్లినిక్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

**ప్రభుత్వ ఉత్తర్వులు:-** ప్రభుత్వం చిన్న /సన్న కారు రైతుల ప్రయోజనాల కోసం చేసిన సాదాబైనమా (రిజిస్ట్రేషన్ కాని) భూమిలపై హక్కుల కోసం చేసిన ఉత్తర్వులకు ప్రచారము కల్పించాలన్నారు. పోతి కేసులందు భాగ పరిష్కారం డాకుమెంట్ల పై స్టాంప్ డ్యూటీని వంద రూపాయలను ప్రభుత్వం నిర్దేశించిందని,ఈ అవకాశం అందరు ఉపయోగించుకొవాలన్నారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని 02.01.2026 నుండి 09.01.2026 వరకు జిల్లావ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో చేపట్టాలన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఓ ప్రాణం బలి

### -విద్యుత్ ప్రమాదం నివారణ కిట్లు పంపిణీ చేయని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

### – కుటుంబానికి జరిగిన అన్యాయంపై రోడ్డెక్కిన మృతుని బంధువులు



**కదిరి, మేజర్ న్యూస్:** విద్యుత్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణంబలైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. విద్యుత్ అధికారుల వద్ద ఎల్ సి తీసుకొని కార్మికులతో విద్యుత్ స్తంభంపై 33 కెవి పనులు చేపడుతుండగా విద్యుత్తు ప్రమాదనివారణ కిట్లు పంపిణీ చేయకుండా పనులు చేయించడంతో పట్నం గ్రామంలో షాక్ గురై విద్యుత్ కార్మికుడు కదిరి రూరల్ మండలంలోని రాచువారిపల్లి తండా కు చెందిన సాయికుమార్ నాయక్( 29) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి మండల పరిధి లోని రాచువారిపల్లి తండాకు చెందిన 7 మంది కూలీలు విద్యుత్తు కూలి పనులకు వెళ్లారు. ఈ క్రమంలో సాయికుమార్ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ల వద్ద కూలి పనికి వెళ్లాడు. పట్నం వద్ద ముదిగుబ్బ మండలానికి చెందిన 33 కెవి లైన్ మార్పిడి చేపట్టారు. విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై కిందపడి మరణించినట్లు మృతుని బంధువులుఆరోపిస్తున్నారు. సాయికుమార్ నాయక్ కు తలకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.న్యాయం చేయాలం టూ కుటుంబ సభ్యులు బంధువులు ధర్నాతమ కుమారుడు మృతికి కారణం విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల అంతులేని నిర్లక్ష్యమే కారణం అంటూ గ్రామస్తులు, బంధువులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డుఎక్కి ధర్నాచేపట్టారు. కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోస్టుమార్టం చేయరాదని అంటూ అడ్డుకున్నారు. పట్టణ సీఐ నారాయణరెడ్డి ధర్నవద్దకు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి ధర్నాను విరమించారు. తమ కుటుంబానికి జీవనో పాధి కల్పిస్తున్న కుమారుడు మృతి చెందడంతో తండ్రి గంగేనాయక్, తల్లి అస్లీభాయి, అన్న చిన్నప్పనాయక్ బంధువులు మృతదేహం పై పడిబోరును వినిపించారు. తమ బిడ్డ మృతికి కారణమైన కాంట్రా క్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు.



## హైవే పై రోడ్డు ప్రమాదం

**లేపాక్షి మేజర్ న్యూస్** లేపాక్షి గ్రామ సమీపంలో ఉన్న హైవేపై రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చోటుచేసుకుంది , వివరాల్లోకి వెళ్తే హిందూపురం మండలం గుడ్డం బీరేపల్లికి చెందిన లక్ష్మీనారాయణప్ప లేపాక్షి వైపు నుండి గుడ్డం బీరేపల్లికి వెళ్లేందుకు లేపాక్షి నుంచి కొండూరు గ్రామం వైపు వెళ్తుండగా హైవేపై ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణప్పు కు తీవ్ర గాయాలయ్యాయి అని స్థానికులు తెలిపారు ఏదైనా వాహనం ఢీకొనిందా లేదా ప్రమాదవశాత్తు పడ్డాడా అనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, స్థానికులు హైవే అంబులెన్స్ కు సమాచారం అందించి మెరుగని చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రోగులకు అవసరమైన అన్నీ సదుపాయాలను ఏర్పాటు చేస్తాం



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్యదుర్గం :** ప్రభుత్వాసుపత్రిలో వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి మరియు పట్టణంలోని వేలాది మంది రోగులు ప్రతినిత్యం మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ శ్రీ కాలువ శ్రీనివాసులు గారు చొరవ తీసుకొని దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆర్ఓ ఫిల్టర్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి గత హెచ్ డి ఎస్ కమిటీ సమావేశంలో తీర్మానించడం అయినది అని స్థానిక ఎమ్మెల్యే తనయుడు కాలవబరత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక సర్కిల్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు హిందూ మహాసమ్మేళన సమితి అధ్యక్షులు అయినటువంటి శ్రీ బీసా శ్రీనివాసరావు గారు స్పందించి పేద రోగులకు నిత్యావసరం అయినటువంటి ఫిల్టర్ వాటర్‌ను అందించడానికి తమ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చినట్లు దానికి అయ్యే మొత్తం ఖర్చును తమ రెండు అసోసియేషన్ల తరఫున భరిస్తామని సభ్యుల అపారధాతృత్వంతో ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా హెచ్ డి ఎస్ కమిటీ తరఫున త్వరలోనే ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీమతి డాక్టర్ జ్ఞాన సుధా మరియు సిబ్బంది సహకారంతో మంచి నాణ్యతతో కూడిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి నేడు కమిటీ సభ్యులైన పోగునూలు కళ్యాణ్ చక్రవర్తి ,కొండాపురం శ్రీనివాసులు,సి సంపత్ కుమారి మరియు జయంతి సురేష్ లు సమావేశమై ఆరో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ కు సంబంధించి టెక్నీషియన్ తో సమావేశమై చర్చించడం జరిగింది.జిల్లాలోనే మొట్టమొదటిసారి దాతల సహకారంతో ఈ కార్యక్రమం మన రాయదుర్గం ఆసుపత్రిలో చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయం. రోగులకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఈ నూతన కమిటీ ఎప్పుడు ముందుంటుందని తెలియజేస్తున్నాం . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సంకల్పంలో భాగంగా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి పేద రోగులకు మెరుగైన చికిత్సలు అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు ఫోటో ఉంది. స్థానిక ఎమ్మెల్యే తనయుడు కాలవబరత్ పేర్కొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి లో గుడిబండ ఎస్ ఐ రాజకుల్లాయప్ప

**గుడిబండ మేజర్ న్యూస్ :-** ఈరోజు ఉదయం ఎస్ ఐ రాజకుల్లాయప్ప ఆధ్వర్యంలో గుడిబండ పోలీస్ సిబ్బంది గుడిబండ మండలం చిగుతుర్పి గ్రామం నందు గల గ్రామ శివారులలో పేకాట స్థావరం పై దాడి చేయడమైనది,అక్కడ ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయగా మిగిలిన 9 మంది వ్యక్తులు అక్కడి నుండి పారిపోయినారు అని తెలిపారు పేకాట సవరం నుంచి ఆధారాలను సేకరించి మరియు వారి వద్ద నుండి 6700- నగదు ను స్వాధీనం చేసుకోని కేసు నమ్మెదు చేసి దర్యాప్తు చేయడమైనది అని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్ నందు 1986-87 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థిని,విద్యార్థులు తమ గురువులు రామాంజనేయులు డ్రిల్ మాస్టర్ షఫీవు ల్లా, హిందీ పండిట్ ఉపాధ్యాయులకు పాదాభివందనాలు చేయడంతో పాటు దృశ్యాలవలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు పూర్వాపు విద్యార్థులు మాట్లాడుతూ మా ఎదుగుదలే గురు దక్షిణగా భావించి పూజ్యులైన గురువుల సమక్షంలో 38 వసంతాలు తర్వాత మిత్రులు అపూర్వ కలయిక ఊహించు కోలేకపోతున్నామని, ఈరోజు మా జీవితం లో ఒక పెద్ద పండుగా గుర్తుండిపోతుంది. మా ఆ ఉన్నతి, మా అభివృద్ధికి కోసం నిస్వార్థ శ్రామికులు ఉపాధ్యాయులు మా జీవితాలను ఉన్నతంగా నిలబెట్టిన గురువు లకు పాదాభివందనాలు చేసుకోవడం మాకు అందరికీ అదృష్టంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్, టీచర్ రామ్మోహన్ రెడ్డి, ఆదిభయారెడ్డి , సాఫ్ట్వేర్ శిరోమణి, కవిత ,నారాయణరెడ్డి, మల్లికార్జున ఐసిడిఎస్ మంజుల, హైమావతి, లక్ష్మీనారాయణ, ఎమ్మార్సీ మునికృష్ణ, చంద్ర,వలిసాబ్, కండక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఏ పిడి నరసింహులు, టీచర్ సుధాకర్ రెడ్డి, టీచర్ మోహన్ బాబు, చిన్న రెడ్డప్ప, మెడికల్ లక్ష్మీ నారాయణ, చంద్ర శేఖర, నాగార్జున, పోలీస్ శంకర్, నారాయణ, శంకర, అనసూయమ్మ, రమాదేవి, డీలర్ వేణుగోపాల్, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువులైనటువంటి సత్యానందం కొండారెడ్డి, శంకర్ బాబు, నారాయణ, బాలు శకుంతల ,ప్రమీల, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ను తాళమేళాలతో వేద పండితులతో ఆహ్వానించి సమావేశంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా గత స్మృతులు, అనేక విషయాలు చర్చించుకుంటూ గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న విద్యాలయానికి పూర్వ విద్యార్థులు అందరి సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలు మొత్తం 1,60,000 విలువగల సీసీ కెమెరాలను స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయించడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అమూల్యమైన సందేశాలు వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు గత స్మృతులు అనేక విషయాలు సమావేశంలో చర్చించి.. ఎస్ఎస్సి 97- 98 బ్యాచ్ మెమెంటోలు గిఫ్ట్ అందరికీ గుర్తుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థుల విద్యార్థులు ఏ సిటీ ఓ నాగేంద్ర బాబు, లక్ష్మీపతి రెడ్డి, శ్రీనివాసులు, విశ్వేశ్వర, భారతి వసంత, రామరాజు షాకీర్, చంద్ర, విజయలక్ష్మి ,రాధిక, ప్రమీల, భాస్కర, వెంకటేష్, అందరూ కలిపి మొత్తం 68 మంది ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో కృష్ణ మందిరం నిర్మాణం జరగాలి..

**యాదవులకు రాజ్యాధికారం రావాలి..**
**యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కృష్ణ మందిరం నిర్మాణం జరగాలని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు యాదవ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత యాదవ సమ్మేళనంలో పాల్గొన్న వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కృష్ణమందరం నిర్మాణం జరిగేలా ఆయా ప్రాంతాలలో గల యాదవులతో పాటు రాజకీయ పార్టీలు కృషి చేయాల్సి ఉందన్నారు. బీసీ జనాభాలో దాదాపు 25 శాతం కలిగిన యాదవులకు రాజ్యాధికారం రావాలని, యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది యాదవులు ఉన్నారని జనాభా ప్రాతిపదికన దాదాపు 25 అసెంబ్లీ స్థానాలు, నాలుగు పార్లమెంట్ స్థానాలు యాదవులకు రావాల్సి ఉందన్నారు. కేంద్రంలో యాదవులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటుచేసి, కృష్ణ మందిరాలు నిర్మాణం చేయడానికి సహకరించాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం యాదవులకు తగినన్ని సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు మునుపు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ నేడు పుట్టపర్తిలో నిర్వహించిన సమావేశం ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన కాదని, యాదవ కులం రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు.




రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు, జాతీయ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ అన్నా రామచంద్ర యాదవ్ శ్రీకృష్ణ బలరాముల్లాగా పనిచేస్తున్నారన్నారు.

**తిరుమలలో శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

కలియుగ వెంకటేశ్వరని నిలయమైన తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్టు యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో యాదవులకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి యాదవ భవన్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, విశాఖపట్నంలో యాదవ భవనానికి ప్రభుత్వం 50 సెంట్ల స్థలం కేటాయించిందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం యాదన్న పథకం అమలు చేయబోతున్నదని, కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ. వైస్ ప్రెసిడెంట్ అన్నా రామచంద్ర యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, యాదవ్ సంఘం జిల్లా కార్యదర్శి ఉమాపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ, లేపాక్షి ఆలయ చైర్మన్

**లేపాక్షి మేజర్ న్యూస్:–** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్యాలెండర్ ను దుర్గాదేవి, వీరభద్ర స్వాముల చెంత ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ చేతుల మీదుగా సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసి ప్రజల మన్ననలు పొందిన నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, రిపోర్టర్లకు, పాఠకులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, దుర్గా నాని,ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, నరసింహ శర్మ, ఆర్కులాజికల్ అధికారికి రాము, గైడ్ రఘు, నేటి దినపత్రిక సూర్య హిందూపురం ఆర్సి ఇంచార్జ్



నాగేంద్ర, టౌన్ రిపోర్టర్ నాగరాజు, అర్బన్ రిపోర్టర్ జనార్దన్ రెడ్డి, లేపాక్షి రిపోర్టర్ శశాంక్, చిలమత్తూరు రిపోర్టర్ రుద్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ , అడిషనల్ ఎస్పీ..

లేపాక్షి మేజర్ న్యూస్:– ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని ఆదివారం ఉదయం ఎస్పీ సతీష్ కుమార్ ,కుటుంబ సమేతంగా సందర్శించారు, మధ్యాహ్నం అడిషనల్ ఎస్పీ అంకిత కుటుంబ సమేతంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేపాక్షి ఆలయంలోని శిల్ప కలలు , హస్తకళలను చూసి వారు తన్మయత్వం చెందారు ఏడు సిరసుల నాగేంద్రుడు, వేలాడే స్తంభం, విరూపణ రక్తచాయలు , లేపాక్షి పెయింటింగ్, సీతాదేవి పాదం , నంది విగ్రహం తదితర వాటిని చూసి వారు సంతోషం వ్యక్తం




చేశారు .వీరికి ఆలయ చైర్మన్ రమానందన్ ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. అదేవిధంగా వారికి జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమానందన్ మిత్రమండలి నాని , ఎస్సై నరేంద్ర , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా మొమెంటో

# అందుకున్న ఎంబిబిఎస్ విద్యార్థి తండ్రి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం నందు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ జౌళి శాఖ మాత్యులు ఎస్ సవిత,హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సహోదరులు కొత్తగా వచ్చిన (అధ్యాపకులు, పోలీసులు) ఉద్యోగాలు సాధించిన వారికి, పదోన్నతి పొందిన ఉద్యోగస్తులకు, ఉద్యోగరీత్యా అవార్డులు సాధించిన ఉద్యోగస్తులకు, మరియు ఎంబిబిఎస్ సీట్లు, ఐఐటి లో సీట్లు సాధించిన వారికి మంత్రి సవిత చేతులమీదుగా జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప గ్రామానికి చెందిన కె.బి.మోక్షిత్ సాయి, నీట్ లో ర్యాంక్ సాధించి, తిరుపతి బాలాజీ మెడికల్ కాలేజీ నందుఎంబిబిఎస్ సీట్ సాధించినందుకు మంత్రి సవిత చేతులమీదుగా విద్యార్థి తరపున సూర్య రిపోర్టర్ జయశంకర జ్ఞాపికను అందుకున్నారు. జ్ఞాపికను అందజేసినందుకు మంత్రికి సూర్య రిపోర్టర్ జయశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడికి సన్మానం

**-మండల టిడిపి నాయకులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన తుమ్మటి ప్రసాద్ ను నియమించడంతో మండల టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, అవులన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి నరసాపురం గ్రామంలో వారు స్వగృహం నందు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రసాద్ పార్టీకి, మండల కన్వీనర్ గా గత 15 సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నందుకు, పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు, ముందుగా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ మరియు ప్రసాద్ కు శుభాభినందనలు తెలిపారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## హిందూపురంలో

# తొలి జూడో లీగ్ ఛాంపియన్‌షిప్

**ఎం జి ఎం హైస్కూల్‌లో జరిగిన జోనల్ పోటీల్లో**
**కేజీబీవీ హిందూపురం ఓవరాల్ ట్రోఫీ**



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం చరిత్రలో తొలిసారిగా ఆనంతపురం జూడో లీగ్–పెనుకొండ జోనల్ స్థాయి జూడో ఛాంపియన్‌షిప్–2025–26ను ఎం జి ఎం హైస్కూల్ ప్రాంగణంలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో స్కూల్ పరిసరాలు క్రీడా ఉత్సవ వాతావరణంతో నిండిపోయాయి.కేజీబీవీ సి.కె.పల్లి, కేజీబీవీ హిందూపురం, ఎం.జె.పి.ఏ.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్ పెరూరు, జెడ్పీహెచ్ఎస్ యేలేరు, మామిళ్లపల్లి, ముదిగుబ్బ పాఠశాలల నుంచి 75 మంది క్రీడాకారులు 50 బాలికలు, 25 బాలురు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సమగ్ర ప్రదర్శనతో కేజీబీవీ హిందూపురం ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకుంది. వారు 5 బంగారు, 4 వెండి, 1 కాంస్య పతకాలు సాధించారు.బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు సెంట్రల్ జోన్ పోటీలకు క్వాలిఫై అయ్యారు. కార్యక్రమానికి హిందూపురం మునిసిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్, సీఐ అబ్దుల్ కరీం, ఎస్ఐ ప్రసన్న, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్, మండల విద్యాధికారి గంగప్ప, ఎంఈఓ–2 ప్రసన్నలక్ష్మి, ఎం జి ఎం హెడ్‌మాస్టర్ రంగనాయకులు, టీడీపీ నాయకుడు ఎన్.వి.రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.కేజీబీవీ హిందూపురం ప్రిన్సిపల్ జె.మాధవి, పీఈటీ సావిత్రి, జూడో కోచ్‌లు ప్రవీణ్ కుమార్, రెడ్డప్ప, రియాజ్ బాషా లు పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. అతిథులు మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలను పెంచుతాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి పోటీలు అవసరమని అన్నారు.ఎం జి ఎం హైస్కూల్‌లో ఈ పోటీలు జరగడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు. హిందూపురం మండలం క్రీడారంగంలో ఇది ఓ మైలురాయి గా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# వైఎస్ఆర్‌సీపీలో చేరిన మైనారిటీ నాయకుడు ముక్తియార్

-కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన
వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత, ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఆదివారం నగరంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో అనుచరులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ఆర్సిపి కండువాను అనంత వెంకటరామిరెడ్డి వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడానికి టీడీపీ నాయకుడు ముక్తియార్, ఆయన అనుచరులు రావడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.%-% రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైనా,ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, అభివృద్ధి చేయకుండా అరాచక పాలన సాగిస్తున్నారనీ విమర్శించారు. వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకున్నారు. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని ప్రజలకు రక్షణ లేకుండా చేస్తున్నారనీ ధ్వజమెత్తారు. పోలీసులను అడ్డుపెట్టుకుని వైఎస్ఆర్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారనీ, జిల్లా కేంద్రం నుంచి అన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందనీ తెలిపారు.

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ నాయకులు, కార్యకర్తలను లొంగతీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ఇంటి గొడవల్లోకి కూడా తలదూర్చి పోలీసులతో పంచాయతీలు చేస్తున్నారనీ విమర్శించారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఇంటి పెద్దలు ఎవరైనా చనిపోతే వాళ్ల ఆస్తులపై కన్నేసి అధికార పార్టీ నేతలు కాజేస్తున్నారనీ నిజమేత్తారు. అధికార పార్టీ దౌర్జన్యాలను డైవర్ట్ చేయడానికే నిన్న గుల్జార్‌పేటలో టీడీపీ దిమ్మె తొలగింపు పేరుతో వైసీపీ నాయకుడిని అరెస్ట్ చేశారన్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఐ స్థాయిలో ఉన్న వ్యక్తి నోటికొచ్చిన భాషలో మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. ఇటీవల జిల్లాలో వైఎస్ జగన్ బర్త్‌డే వేడుకలను చేసుకుంటే లా అండ్ ఆర్డర్ పేరుతో కేసులు పెట్టారనీ, టీడీపీ వాళ్లకు ఒక న్యాయం.. ప్రతిపక్షాలకు ఒక న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు. కళ్యాణదుర్గం, రాప్తాడు, ధర్మవరం, కదిరి వంటి నియోజకవర్గాల్లో యాటలు కొట్టారని వైసీపీ నాయకులపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. హిందూపురంలో బాలకృష్ణ ఫోటోకు పొట్టేళ్ల తలలు వేలాడతీస్తే ఏం చర్యలు తీసుకున్నారు? ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. ఇటీవల మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తే.. ర్యాలీకి వచ్చారని వైసీపీ నాయకులను స్టేషన్లకు పిలిపించి బైండోవర్ కేసులు పెట్టారు. వ్యవస్థలను పోలీసులే నాశనం చేస్తున్నారు. అనంత పురంలో తమ ఆస్తులు ఆక్రమిస్తున్నారని డాక్యుమెంట్లతో సహ బాధితులు వచ్చినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మేం ఎవరికీ భయపడం.. ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తాం. అధికారం అడ్డుపెట్టుకుని కేసులు పెడతామంటే కుదరదు. అన్నింటినీ చట్టపరంగా ఎదుర్కొంటామనీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్టవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రిజ్వాన్ భాషా, సైపుల్ల బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గురువులకు ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : 2004 – 2005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో అపూర్వ కలయిక నిర్వహించారు. అపూర్వ కలయిక ద్వారా ఒకే వేదికపై విద్యార్థులు కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని, ఒకరి కష్టసుఖాలను మరోకరు మరోకరు పంచుకొని, ఆనందంగా జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం అప్పటి గురువులు రామచంద్రారెడ్డి, మాధవి లత, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, జయ చంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీనరసింహ, ఉమాదేవి, అమీర్, శంకర, కుల్లాయ రెడ్డి, ప్రకాష్, లక్ష్మీపతి, చేన్న కృష్ణారెడ్డి తదితరులను ఘనంగా పూలమాలలు శాలువాతో పాటు బట్టలు బహుకరించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. గురువులు మాట్లాడుతూ ఇప్పటికీ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో పాటు వినయం, విధేయతతో తమను గుర్తించి ఆప్యాయంగా తమకు విద్యార్థుల సమావేశానికి ఆ ఆహ్వానించి సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, గాండ్ల శ్రీనాథ్, గోపీనాథ్, సింగిరి శ్రీనివాసులు, రియాజ్, జబి, వెంకటేష్, అజ్మతుల్లా, దివాకర్ రెడ్డి, శ్రీకాంత్, మునాఫ్, బాలు, బండ్ల శివ, ఓబుల్ కుమార్, నరేష్, చైతన్య, కలీం, లోకేష్, షబ్బీర్, మునాఫ్, షఫీతో పాటు టెన్త్ బ్యాచ్ పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పుట్టపర్తిలో జరిగిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని సింగిరెడ్డిపల్లి టిడిపి నాయకులు శ్రీకాంత్ యాదవ్ తో పాటు నరేష్ యాదవ్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు.

# నేడు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సు



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు సోమవారం "మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన సదస్సు"ను గోరంట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం సురేష్ తెలిపారు. ఈ సదస్సుకు ముందుగా గోరంట్లలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. క్రియేటర్ కృష్ణ మోటివేషన్ కార్యక్రమానికి పోలీస్ శాఖ, ఈగల్ టీం వారు స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ, వైద్యాధికారులు మహిళా శిశు సంక్షేమ అధికారులు, మెడికల్ డ్రగ్గిస్ట్ సహకారంతో జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# అపరిశుభ్రంగా పశువుల నీటి తొట్టెలు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామంలో పల్లె కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పశువుల నీటి తొట్టి అపరిశుభ్రంగా మారి నీరు పాచిపట్టి ఉన్నాయి. మూగజీవాలు ఆ నీటినే తాగి వాటి దాహార్తిని తీర్చుకుంటున్నాయి. నీరు పాచి పట్టి, తాగడానికి ఇబ్బందికరంగా తొట్టెలు మారాయి. అంతేకాకుండా వాటి చుట్టూ పలు రకాల తీగ జాతి మొక్కలు, పిచ్చి మొక్కలు మొలచి వాటి ఆకులు కూడా నీటి తొట్టెలో పడి కుళ్ళుతున్నాయి. ఆ నీటినే మూగజీవాలు తాగాల్సి వస్తుంది. మూగజీవాలకు మాటల రాకపోవడంతో వాటి ఆవేదన వ్యక్తం తెలివితేటలు ఉన్న మనుషులే మానవత్వంతో వాటిని శుభ్రం చేయాల్సి ఉంది. వాటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు వాటి మీద కనీస దృష్టిని కూడా సారించకపోవడంతో నీటి తొట్టెలు కాస్త మురికి కూపాలుగా మారుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి మూగజీవాలకు స్వచ్ఛమైన నీటిని అందించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ముగిసిన జోనల్ లెవెల్ జూడో పోటీలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల కు ప్రాధాన్యత ఇవ్వా లని, దీంతో చదువు తోపాటు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం దృఢపడు తుందని ఉరవకొండ సిఐ మహానంది తెలిపారు. జూడో క్లబ్ ఇన్చార్జ్ పిడి హలీమా ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో జూడో లీగ్ పోటీలు నిర్వహించారు. జూడో లీగ్ టోర్నమెంట్ ముగింపు పోటీలకు సిఐ మహానంది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉద్యోగాలకు ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. జూడో కోచ్ సాకే పురుషోత్తం, జూడో క్లబ్ ఇన్చార్జ్ పిడి హలీమా మాట్లాడుతూ జూడో టోర్నమెంట్ కి ఆర్ డి టి సహకారం అందించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం, పీడీలు టోర్నమెంట్ కి తమ వంతు సహకారం అందించారని కొనియాడారు. టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచిన పదిమంది బాలికలు, పదిమంది బాలురు అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో జరిగే సెంట్రల్ జోన్ టోర్నమెంట్లో పాల్గొంటున్నట్లు గుర్తు చేశారు. మొదటి, రెండు మూడో స్థానంలో నిలిచిన విజేతలకు సి ఎస్ ఆర్ చేతిలో మీదుగా జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. ఈ టోర్నమెంట్లో పీడీలు రాఘవేంద్ర, మంజునాథ్, నాగేంద్ర, కృష్ణ, జనార్దన్, శివకుమార్, అనిత పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్

-2025లో రిషి విద్యాలయ విద్యార్థిని
జాతీయ స్థాయికి ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్-2025 (సీనియర్ మహిళల విభాగం)లో రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సిరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. అనంతరం యాజమాన్యం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీలు కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించబడగా, సిరి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికైంది అని తెలిపారు. రానున్న జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర సోలాపూర్‌లో జరగనున్నాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో రిషి విద్యాలయ పాఠశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జింకా ఉదయ్ కుమార్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారం, ప్రోత్సాహం వల్ల విద్యార్థినికి ఈ స్థాయి అవకాశం దక్కిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, సీఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏఓ రంగారెడ్డి సిరిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.:

బొమ్మనహాల్ ఎస్సైని

# సన్మానించిన జర్నలిస్టులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ ఎస్ఐ నబి రసూల్ అనంతపురం ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంలో బొమ్మనహాల్ జర్నలిస్టులు ఆదివారం సన్మానించారు. అక్రమ ఆయుధాలు ముఠా అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హనుమంతు, భాష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్‌గా గాజుల ఆదెన్న



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కుల కమీషనర్ గా గాజుల ఆదెన్న నియమింపబడినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా ఆదివారం సమాచారం అందింది. సుదీర్ఘ కసరత్తు తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కమిటీ సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదెన్నను ఎంపిక చేసి, గవర్నర్ ఆమోదం కోసం ఫైల్ పంపగా శనివారం రాత్రి 10 గంటలకు గవర్నర్ ఆమోదముద్ర వేసినట్లు తెలిసింది. రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామానికి చెందిన గాజుల దేశం శెట్టి గోవిందప్ప, దేశంశెట్టి గాజుల ఎర్రమ్మ దంపతులకు మొత్తం 8 మంది సంతానం కాగా అందులో ఆరుగురు మగసంతానం. ఇందులో 4వ వాడు గాజుల ఆదెన్న.. ఇతడు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు స్వగ్రామంలో ప్రాథమిక విద్యను, 6వ తరగతి నుండి ఇంటర్ వరకు ఉరవకొండలో, అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించారు. ఎస్కే యూనివర్సిటీలో ఎంఏబీఎల్ చదివి న్యాయవాద వృత్తి చేస్తూ, అనంతపురం లో స్థిరపడ్డాడు. ఓబుళాపురం గనుల్లో చంద్రబాబు నాయుడు తరపున ఆదెన్న లాయర్ గా కేసులు వాదించారు. ఏపీ కాలుష్య మండలి సభ్యుడిగా నాలుగు సంవత్సరాలు, అర్బన్ బ్యాంక్ లీగల్ అడ్వైజర్ గాను, శ్రీరామ ఫైనాన్స్ తో పాటు మరికొన్ని ప్రైవేటు కంపెనీల న్యాయ సలహాదారుగా ఉన్నారు. అనంతపురం బార్ అసోసియేషన్ లో ఉంటూ న్యాయవాది వృత్తిలో కొనసాగుతున్నారు. ఇతడి కుటుంబనేపథ్యం భార్య పద్మ హౌస్ వైఫ్ గా ఉన్నారు. ఇద్దరు కుమారుల్లో గాజుల నితీష్ కుమార్ ఏపీ హైకోర్టులో అడ్వొకేట్ గాను, రెండో కుమారుడు గాజుల ధీరజ్ సాయి బీఎంఎస్ కొల్లేజ్ బెంగుళూరులో బీకాం ఎల్ఎల్ బీ చేస్తున్నారు. గత 30 ఏళ్లుగా పేదవారికి ఉచితంగా కేసులు వాదిస్తూ పేదల న్యాయ వాదిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వైఎస్సార్సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు గాజుల ఆదెన్న న్యాయవాదిగా చంద్రబాబు వెంటే నిలిచాడు. న్యాయవాదిగా గాజుల ఆదెన్న చేసిన కృషిని గుర్తించిన చంద్రబాబు ఎట్టకేలకు రాష్ట్ర సమాచార హక్కుల కమీషనర్ గా పేరును ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదించడం తో ఆదెన్న మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆదెన్న భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మా లక్ష్యం

**- క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మా లక్ష్యము అని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో 118 వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ, ప్రజల వద్ద మన్ననలు పొందుతున్నామని తెలిపారు. దాతల సహాయ సహకారంతోనే ఈ శిబిరాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇస్తుందన్నారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బద్దల బాలమ్మ, కీర్తిశేషులు బద్దెల వెంకట రామయ్య, కీర్తిశేషులు బద్దల వరలక్ష్మి, కీర్తిశేషులు బద్దెల వెంకట రత్నయ్య ల జాపకార్థం వీరి కుమారులు బివి. శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ వారు నిర్వహించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తూ, ఆలయములో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా ఈ శిబిరానికి వైద్యులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, డాక్టర్ విట్టల్ - దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు -చిన్నపిల్లల వైద్యులు, డాక్టర్ జైదీప్ నేత- గ్యాస్ట్రో అండ్ ల్యాబ్ లాప్రోస్కోపిక్ సర్జన్ హైదరాబాద్, డాక్టర్ సతీష్ కుమార్ - ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ ప్రణయ్ -జస్ట్ వైద్య నిపుణులు,



డాక్టర్ వినయ్ చే రోగులకు అన్ని రకాలుగా వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఒక నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రోగులకు బిపి, షుగర్ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం 300 మందికి వైద్య చికిత్సలను, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధనాథం వెంకటరమణ, కాచర్ల నారాయణస్వామి, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ల అశ్వత్త నారాయణ, భాస్కర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంస్థ ఆధ్వర్యంలో

# దుప్పట్లు పంపిణీ

తాడిపత్రి, మేజర్ న్యూస్:ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసినట్లు సేవా సంస్థ నిరాహేకులుతెలిపారు. గత రాత్రి 12 గంటల నుండి ఒంటి గంట సమయంలో తాడిపత్రి పట్టణంలో వివిధ కూడళ్ళలో బయలు ప్రాంతంలో నిద్రిస్తున్నటువంటి పేదలకు దుప్పట్లు అందజేయడం జరిగింది. అలాగే సౌభాగ్య సింధు బాల కళ్యాణ ఆశ్రమంలోని విద్యార్థులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ అభాగ్యులకు నిరుపేద విద్యార్థులకు సంబంధించిన కార్యక్రమాలు ఎన్నో చేశామని అన్నారు. సౌభాగ్య సింధు బాల కళ్యాణ ఆశ్రమంలోని విద్యార్థులకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. అంతేకాదు మరో రెండు రోజులపాటు ఈ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు.బాల కళ్యాణ ఆశ్రమం వ్యవస్థాపక కమిటీ మెంబర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ దానం చేయడం మానవ ధర్మం అని తెలియపరుస్తూ వేమన శతకాన్ని ఉదహరించారు.బాల కళ్యాణ ఆశ్రమం ఉపాధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ సేవా సంస్థ పేదల కోసం, నిరుపేద విద్యార్థుల కోసం వివిధ వర్గాల కోసం రక రకాలైనటువంటి సేవలు అందిస్తూ ఎంతోమంది మన్ననలు పొందుతూ సేవా సంస్థలు ఎన్ని ఉన్నా ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ మటుకు ప్రథమ స్థానంలో దూసుకుపోతోంది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని కొనియాడరు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు గౌరవాధ్యక్షులు గురప్ప కన్వీనర్ శ్రీహరి వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ ఉపాధ్యక్షులు కుమారస్వామి, కరుణాకర్, శ్రీనివాసులు కార్యదర్శి లక్ష్మీనారాయణ,
సౌభాగ్య సింధు ఆశ్రమ అధ్యక్షులు తంగుటూరి చంద్రం శేఖర్ వ్యవస్థాపక కమిటీ మెంబర్ రామసుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు నాగర్జున రెడ్డి పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

**- ఆలయ హడ్ హక్ కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 30వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఆలయ అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి 30వ తేదీన తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఉత్తర ద్వార ప్రవేశము, అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు దక్షిణ ద్వారా ప్రవేశము ఉంటుందని తెలిపారు. కేవలం ఉభయ దాతలకు మాత్రమే పాసులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మరెవ్వరికీ పాసులు ఇవ్వబడవు అని తెలిపారు. కావున ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని, విజయవంతం చేయాలని తెలిపారు.

## జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు బిఎస్సార్ విద్యార్థినులు

**- హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సంజయ్ నగర్లో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థినీలు జనవరి 4వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ క్రీడా పోటీలకు ఢిల్లీలోని రోహిణీలోని యువశక్తి మోడల్ స్కూల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా జాతీయ స్థాయికు 11మంది విద్యార్థినీలు పాల్గొంటున్నారని తెలిపారు. అక్కడ కూడా మంచి ప్రతిభను ఘన పరిచి మన రాష్ట్రానికి, దేశానికి, జిల్లాకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొని రావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు పిడి, పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ అధికారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్టోర్ బియ్యం పట్టివేత

**- కేసు నమోదు చేసిన వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు ఎర్రగుంట సర్కిల్ వద్ద స్టోర్ బియ్యాన్ని ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా దొంగగా కర్ణాటక కు తరలిస్తున్న ఎస్ బాబావలి అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద 13,000 స్టోర్ బియ్యాన్ని, తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

**రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ :**

పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల రౌడీ షీటర్లకు, కేడీలకు, డిసీలకు, సస్పెక్ట్స్ వారందరికీ వన్ టౌన్ సీఐ గట్టిగా కౌన్సిలింగ్ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు వీరందరికీ చట్ట పరిధిలో జీవించాలన్న వాటిపై గట్టిగా హెచ్చరించడం జరిగిందని తెలిపారు. రాబోవు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వీరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ చిన్న నేరాలలోనైనా పాల్గొన్నారని తెలిస్తే తీవ్రమైన చట్టపరమైన చర్యలు గట్టిగా తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్న..

# టిడిపి యువ నాయకులు రఘు



**ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తున్న యువ నాయకుడు రఘు..**

**ఎమ్మెల్యే అభివృద్ధికి యువకులు ఆకర్షనీయం... ఐపార్స్ పల్లి రఘు**

కంబదూరు మేజర్ న్యూస్

**మండల పరిధిలోని ఐపార్స్ పల్లి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు రఘు, పార్టీ కోసం, ఎమ్మెల్యే ఆదేశాలను అనుసరిస్తూ, ప్రతినిత్యం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువతరాన్ని ఎమ్మెల్యే సురేంద్ర బాబు అభివృద్ధికి ఆకర్షితుడై పార్టీ నిబంధనలను తూచా తప్పక పాటిస్తున్నారు. ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ తో యువ నాయకుడు రఘు మాట్లాడుతూ..**

గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి చెంద లేదన్నారు. రాష్ట్రమంత్రి నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో యువకులను చైతన్యపరిచి, తెలుగుదేశం పార్టీ యువకులకు పెద్దపీట వేస్తుందని, అదే బాటలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



యువకులను ఆదరిస్తూ, ఎంతోమంది యువకులను ప్రోత్సహించి టిడిపి నామినేట్ పోస్టులను ఇప్పించారన్నారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబు అభివృద్ధికి, ఆకర్షిణితులై పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, అన్ని కులాల శ్రేయస్ కు, పాటుపడుతూ, ఎమ్మెల్యే సొంత నిధులు తో అహర్నిశలు అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే నాయకత్వం బలపరచడానికి పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం కురబకులస్తులను పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రజా వేదికలో వచ్చిన ప్రతి వ్యక్తికు సమస్య పరిష్కారం ఎమ్మెల్యే చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలతో రాబోయే రోజుల్లో ఐపార్స్ పల్లి గ్రామ అభివృద్ధికి, ప్రజా శ్రేయసుకు శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని యువ నాయకులు, ఐ పార్స్ పల్లి రఘు పేర్కొన్నారు.







# మాజీ ఎమ్మెల్యే కాపు పూర్వ విద్యార్థులు కలయిక...

**1983- 1986.. డిగ్రీ బ్యాచ్ విద్యార్థుల స్నేహ సమ్మేళనం.**

**డి హీరేహాళ్ మేజర్ న్యూస్::** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, 1983–1986 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహ సమ్మేళనం బళ్లారి పట్టణంలోని యూ పి ఆర్ ఫంక్షన్ హాల్ లో స్నేహపూర్వక వాతావరణం జరిగింది. మాజీ ఎమ్మెల్యే విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విద్యార్థి దశలో జ్ఞాపకాలను పంచుకుంటూ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... స్నేహితులతో కలిసి, పూర్వ స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ జీవితంలో స్నేహానికి మించిన బంధాలు లేవని, అమూల్యమైన ఇటువంటి పూర్వ విద్యార్థుల కలయికలు సామాజిక ఐక్యత మరింత బలోపేతం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం స్నేహితులతో కలిసి పలు సేవా కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాలి సోమశేఖర్ రెడ్డి తదితరుల ప్రముఖులు పాల్గొన్నారు.









## సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు



**కనేకల్, మేజర్ న్యూస్ :** సిఐటియు ఆల్ ఇండియా మాసభ లను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయలని చేపట్టిన జీపు జాతర కనేకల్ మండలానికి చేరుకున్న జీపు జాతర ఆదివారం కనేకలకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం కనేకల్ మండల కార్యదర్శి కోరి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలను విజయవంతం చేసేందుకు కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ వి నాయుడు, కోశాధికారి నాగమణి, అంగన్వాడి ఆశ వర్కర్, హమాలి ఆశవర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే

# పల్లెలకు పండుగ వచ్చింది

**- పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- రుద్రంపేట పంచాయతీ విశ్వశాంతి నగర్ లో సి.సి రోడ్ల నిర్మాణం భూమిపూజ - గ్రామపంచాయతీకి పుష్ కార్ట్స్, డస్ట్ బిన్‌లు పంపిణీ**







**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే.. గ్రామాలకు పండుగ వచ్చిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట పంచాయతీ విశ్వశాంతి నగర్ లో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రూ. 36 లక్షలు ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు దగ్గుపాటి వెంకట ప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ముందుగా కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానికులు, టిడిపి నాయకులతో కలిసి సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలకు స్వచ్ఛభారత్ ద్వారా "స్వచ్ఛ భారత్ మిషన్" ద్వారా గ్రామపంచాయితీలకు పుష్ కార్ట్స్ మరియు డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. స్థానిక 3వ సచివాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో పంచాయతీలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సైతం అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దారి మళ్లించారని విమర్శలు చేశారు. కనీసం వీధిలైట్లు వేసే పరిస్థితి కూడా గత ప్రభుత్వంలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని. ఇప్పటికే పంచాయతీలకు అనేక నిధులు వచ్చాయన్నారు. ఒక రుద్రంపేట పంచాయతీలోనే 2కోట్ల 92 లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేసినట్లు చెప్పారు. 4పంచాయతీల్లో 10 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామన్నారు. ఇప్పుడు 15 వ ఫైనాన్స్ నిధుల ద్వారా పెద్ద ఎత్తున డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 4పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో వర్షం వస్తే కాలనీల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చేదన్నారు. దీనికి కేవలం ఒక నెలలోనే పరిష్కారం చూపించామని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ నాలుగు పంచాయతీల్లో చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, ఎంపీడీవో పి. దివాకర్, డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు, శ్రీధర్, పిఆర్ జేఈ శేషయ్య, టిడిపి నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సుధా కర్ నాయుడు, గోపాల్ గౌడ్, భక్తవస్తలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఉప్పర ఆది, వెంకటరాముడు, నాఘభూషణ, శ్రీనివాస్ రెడ్డి, అంజి, ఎస్ఎం భాష, నాగ, అర్షద్, సుభహాన్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# కూలీలు రైతులతో కలిసి వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



## వరిపంట పొలాల్లో ప్రత్యక్షంగా రైతు సమస్యలపై ఎమ్మెల్యే శ్రావణి శ్రీ సమీక్ష



**శింగనమల,మేజర్ న్యూస్** శింగనమల మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో శ్రీరంగరాయల చెరువు ఆయకట్టు పరిధిలో వరి నాట్లు వేస్తున్న పంట పొలాలను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.బురద మడిలోకి ఎమ్మెల్యే స్వయంగా దిగి రైతులతో కలిసి వరి నాట్లు వేస్తూ వారి కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వ్యవసాయ పనులపై రైతులతో నేరుగా మాట్లాడి, సాగునీరు, పంట పరిస్థితులు, ఇతర సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శ్రీరంగరాయ చెరువు కింద సుమారు 2500 ఎకరాల ఆయకట్టు భూమి ఉండగా, అందులో దాదాపు 1300 ఎకరాల్లో గత నెల రోజులుగా రబీ సీజన్ వ్యవసాయ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే ఇటీవల కాలంలో వర్షాలు లేకపోవడం వల్ల వరి పంటకు సరిపడా సాగునీరు అందుతుందా అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో, 10 రోజుల క్రితం ఆయకట్టు రైతులు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ని కలిసి సాగునీటి సరఫరాపై విజ్ఞప్తి చేయగా, రైతుల అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే నేడు స్వయంగా పొలాలను సందర్శించి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వరి పంటలకు సాగునీటి సమస్యలు రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చెరువు కింద ఉన్న ప్రతి రైతుకు నీరు అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలను గుర్తించి వాటికి వెంటనే పరిష్కారం చూపడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. రైతులు పంటల సాగులో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వ్యవసాయం బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.శింగనమల నియోజకవర్గ రైతుల తరపున, రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్, సంబంధిత మంత్రుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల సమస్యలను సానుకూలంగా పరిగణలోకి తీసుకుంటూ తక్షణ చర్యలు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి రైతులంతా కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆమె పేర్కొన్నారు.రైతులకు అవసరమైన సాగునీరు అందించడంతో పాటు వరిపొలాలలోకి రహదారి సౌకర్యం కల్పిస్తామని హామినిచ్చారు.పంట దిగుబడి వచ్చే సమయానికి తప్పకుండా వరి కొనుగోలు కేంద్రాన్ని ఎర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే రైతులకు హామినివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఓ అన్వేష్ కుమార్ ,డిప్యూటీ ఎంపీడీఓ అక్బర్ ,ఏపీఎం ఈశ్వరయ్య,వీఆర్వో తాతయ్య,పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు,నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, సింగల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు,ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్, శింగనమల గ్రామకమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,టిడిపి నాయకులు సీ.వెంకటేష్,గుత్తా ఆదినారాయణ, ఉల్లికల్లు రంగారెడ్డి,పట్నం నాగేష్ ,బండి పరుశురామ్,బెస్త నారాయణస్వామి,దాసరి గంగాధర, మెండం వెంకట కృష్ణ యాదవ్,మెండం రమేష్ యాదవ్ ,డీలర్ శివ యాదవ్,సతీష్ యాదవ్ , గాండ్ల బాలరాజు, బోయ రాముడు,బోయ సుధాకర్, ముంతా వెంకటేష్, రాజబాబు,జడేజా శంకర్ రాయల్, మాసుల ప్రకాష్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన అమిలినేని త్రయాక్ష్ జన్మదిన వేడుకలు




**కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య అట్టహాసంగా జన్మదిన వేడుకలు...**

కళ్యాణదుర్గం కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారి ముద్దుల మనవడు, అమిలినేని యశ్వంత్ గారి తనయుడు అమిలినేని త్రయాక్ష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆహ్వానంతో వారి స్వగృహం బృందావనంకు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందురా రెడ్డి గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి గారు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి సోదరుడు పయ్యావుల శీనప్ప గారు, మాజీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ గారు, పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు..







## ఇందిరమ్మ కాలనీలో గౌసియా మస్జీదుకు భూమి పూజ





**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 28:** మండల కేంద్రంలోని స్థానిక ఇందరమ్మ కాలనీ నందు నూతనంగా గౌసియా మసీదు నిర్మాణం కోసం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, నూతన జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు రత్నమ్మ కే నర్సింహమూర్తి వారి సన్నిహితులు మరియు ముస్లిం సోదరులు కలిసి భూమి పూజ కార్యక్రమానికి హాజరైనారు. వారు మాట్లాడుతూ గౌసియా మసీదు అంటే "ఘౌస్" (సంత) పేరు మీద ఉన్న మసీదు, ఇది భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రదేశాలలో ఉన్నవి. ఇవి సాధారణంగా ప్రార్థన, ఇస్లామిక్ విద్య మరియు సామాజిక కార్యక్రమాలకు కేంద్రాలుగా పనిచేస్తాయన్నారు. ముఖ్యంగా సూఫీ గురువు అయిన అబ్దుల్ ఖాదిర్ జిలానీ (గౌస్-ఉల్-అజం) గౌరవార్థం పేరు ఈ పేరు పెట్టడం ఆనవాయితీ అన్నారు. ఉదాహరణకు, బల్లారి, హైదరాబాద్, ఉదయపూర్, మరియు యు కే లోని హడ్డర్స్‌ఫీల్డ్, ఓల్డ్‌హామ్ వంటి నగరాల్లో గౌసియా మసీదులు ఉన్నాయని తెలిపారు. ఇవి స్థానిక ముస్లింలకు ఆధ్యాత్మిక మరియు సామాజిక కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. రోజువారీ ప్రార్థనలు (సలాహ్), ఖురాన్ తరగతులు, ఇస్లామిక్ విద్య, ఈద్ వేడుకలు, మరియు సామాజిక సేవలు అందించేందుకు కేంద్ర బిందువుగా పనిచేయడం జరుగుతోందని కార్యక్రమంలో ముస్లిం సోదరులు మరియు నాయకులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, ముస్లిం సోదరుడు సింగల్ విండో డైరెక్టర్ దాదు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు గౌసియా మస్జిద్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# సేంద్రియం సరే! ప్రోత్సాహం ఏది ?

## నినాదాల హోరులో నిర్లక్ష్యానికి గురి అవుతున్న సేంద్రియ రైతు

**గణాంకాల సాక్షిగా.. వివక్ష**

**కేంద్ర ప్రభుత్వం 2024%-%25 బడ్జెట్‌లో రసాయన ఎరువుల సబ్సిడీ కోసం సుమారు ?1.64 లక్షల కోట్లు కేటాయించింది. అంటే దేశ వ్యవసాయ విధానం నేటికీ రసాయన సాగు చుట్టూనే తిరుగుతోందని ఈ అంకెలు చెబుతున్నాయి. మరి సేంద్రియ రైతుకు అందుతున్న ప్రోత్సాహం ఎంత? ప్రత్యక్ష నగదు బదిలీ లేదు, దిగుబడి లోటుకు పరిహారం లేదు, మార్కెట్ గ్యారంటీ అంతకంటే లేదు.**

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** నేలతల్లిని కాపాడుదాం%ొ% విషరహిత ఆహారాన్ని అందిద్దాం%-% నేడు ఏ ప్రభుత్వ వేదికలు చూసినా ఇవే నినాదాలు. ప్రకృతి పరిరక్షణ, ప్రజారోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకతపై ఎవరికీ సందేహం లేదు. కానీ, ఈ గొప్ప ఆశయాల వెనుక ఉన్న రైతు జీవిత వాస్తవం మాత్రం పాలకులకు కనబడటం లేదు. సేంద్రియ సాగు ఒక ఉద్యమంగా ఎదగాల్సిన చోట, రైతుకు అది ఒక ఆర్థిక భారంగా మారుతోంది.



### జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి

అధ్యయనాల ప్రకారం, రసాయన సాగు నుండి సేంద్రియ సాగుకు మారిన తొలి 2%-%3 ఏళ్లలో దిగుబడి 20 నుండి 30 శాతం వరకు తగ్గుతుంది. ఈ 'మార్పు కాలం లో రైతు ఆదాయం పడిపోతుంది. ఈ నష్టాన్ని భర్తీ చేసే 'గ్రీన్ కాంపెన్సేషన్' విధానం మన దేశంలో లేకపోవడం దురదృష్టకరం. ఫలితంగా, రసాయన సాగు చేస్తే 'సబ్సిడీ'.. ప్రకృతి సాగు చేస్తే 'ఉపన్యాసాలు' అన్నట్లుగా తయారైంది నేటి పరిస్థితి..

### శ్రమ ఎక్కువ.. ఆదాయం తక్కువ

వ్యవసాయ విశ్వవిద్యాలయాల క్షేత్ర అధ్యయనాల ప్రకారం, సేంద్రియ,ప్రకృతి వ్యవసాయంలో కలుపు నియంత్రణ, కషాయాలు, జీవామృతం తయారీ వంటి పనుల వల్ల కూలీల ఖర్చు 30 నుండి 40 శాతం పెరుగుతుంది. కానీ మార్కెట్‌లో మాత్రం విషపూరిత పంటకు, విషరహిత పంటకు ఒకే ధర పలుకుతోంది. నగరాల్లో వినియోగదారులు 'ఆర్గానిక్' పేరుతో 20 నుండి 40 శాతం అదనపు ధర చెల్లిస్తున్నా, ఆ లాభం దళారులకో, బ్రాండ్లకో చేరుతుందే తప్ప పండించిన రైతుకు అందడం లేదు.

మరోవైపు, 'సర్టిఫికేషన్' ప్రక్రియ సామాన్య రైతుకు ఒక పీడకలలా మారింది. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ కోసం ఏటా ?10,000 నుండి ?20,000 వరకు ఖర్చు చేయాల్సి రావడం, క్లిష్టమైన పని చిన్న రైతులకు భారంగా పరిణమించాయి. దీంతో స్వచ్ఛమైన పంట పండించినా, సర్టిఫికేట్ లేక సాధారణ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**కావాల్సింది 'భరోసా'.. 'ప్రచారం' కాదు!**

ఇ ప్రభుత్వాలు కేవలం శిక్షణలు, సదస్సులపై కోట్లు ఖర్చు చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయిలో రైతుకు ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## కాలువపల్లిలో ఘనంగా కనకదాసు జయంతి

**పరిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోడిగెనహళ్లి పంచాయతీ కాలువపల్లిలో శ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. కురబ కులస్తులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తిలక్ మారుతి కేటీ శ్రీధర్ సవిత ప్రభాకర్ కన్వీనర్ గోవిందరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . వందలాదిమందితో నిర్వహించిన ర్యాలీ వీధులన్నీ కిటకిటలాడేలా చేసింది. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ఊరేగింపుగా రావడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అనంతరం అతిథులు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు జీవిత చరిత్ర ఈ లోకానికి స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల నడవాలని పిలుపునిచ్చారు ఆనాడు ఆయనకు ఆయన భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడే సాక్షాత్తు దైవదర్శనం ఇచ్చినటువంటి గొప్ప వాగ్గేయకారుడని పేర్కొన్నారు. నేటి కురబ కులానికి ఆరాధ్య దైవంగా భావించడం మన అందరి అదృష్టం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరీష్ ఎంపీటీసీ చిక్కన్న అంజి వన్నెరప్ప సత్యనారాయణ పంచాయతీ కన్వీనర్ పాల గంగాధర్ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అక్కులప్పకు ఉత్తమ సేవారత్న అవార్డు ప్రధానం

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత 32 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన డా. హరిజన అక్కులప్పకు ఆదివారం విజయవాడ లోని ఏ ఎం బి ఏసీ ఫంక్షన్ హాలులో సర్వజన మందిర్ సేవా సొసైటీ వార్షికోత్సవంలో ఉత్తమ సేవరత్న అవార్డు ను ప్రధానం చేశారు. ఈ అవార్డును సర్వజన మందిర్ సేవా సొసైటీ డా. లేగల సాయి శ్రీనివాస్ అక్కులప్ప అందజేశారు. ఈ సందర్భంగా అక్కులప్ప సేవ రత్న అవార్డు అందుకోవడం.. ఎంతో సంతోషంగా ఉందని, అయితే అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని పేదరికం నిర్మూలనకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన తెలిపారు.




## ఆలయ అభివృద్ధికి తనవంతుగా విరాళం....

**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల పరిధిలోగల పులమితి గ్రామంలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కొరకు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ తనవంతుగా రూ. 15000 విలువ చేసే సిమెంట్ ఇటుకలను అయ్యప్ప ఆలయ గురు స్వామికి అందించడం జరిగింది ఆమె కుటుంబ సమేతంగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సు మీ కుటుంబం పై ఉండాలని దీవించారు, వీరితోపాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు బాబావలి, రామంజి, మోహన్, తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. చివరగా గ్రామస్తులు వారిని సన్మానించడం జరిగింది.



## మణి ప్రియ ను సన్మానించిన లేపాక్షి జనసేన నాయకులు

**లేపాక్షి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప్పర సగర డెవలప్మెంట్%డ% కార్పొరేషన్ డైరెక్టర్ మణి ప్రియ ను లేపాక్షి జనసేన నాయకులు ఆమె స్వగృహానికి వెళ్లి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆమెతో మాట్లాడుతూ జనసేన పార్టీ ఆమెను గుర్తించి అతి చిన్న వయసులోని ఉన్నత పదవులు అందించారని తెలిపారు .ఆమె మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలాజీ, జనసేన నాయకులు పవన్, సురేష్, నవీన్, నరేష్ బీజేవైఎం నాయకుడు రాజు లు పాల్గొన్నారు.



## సహజ సిద్ధ సూర్యపుత్ర

## రైతు భవిష్యత్తు మార్చే నూతన అద్భుతం

### దేశీ గోమూత్రం ఆధారంగా రూపొందించిన సహజ వ్యవసాయ ద్రావణం

### రసాయన రహిత పద్ధతిలో పంటలకు కొత్త జీవం పోస్తున్న సూర్యపుత్ర

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** రసాయనాల ఆధిపత్యంలో చిక్కుకున్న వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి తీసుకొస్తూ డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన సూర్యపుత్ర సహజ ద్రావణం రైతుల్లో విశేష స్పందన తెచ్చుకుంది. పూర్తిగా సహజ పద్ధతిలో దేశీ గోమూత్రంతో పాటు కలబంద, కుంకుడుకాయ, శ్రీకాకాయ, ఉసిరి, వేప, జామాయిల్ వంటి ఏడు రకాల ఔషధ మొక్కల సారాలతో ఈ ద్రావణం తయారు చేయబడిందని ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. సూర్యపుత్రలోని సహజ పదార్థాలు మొక్కలకు అవసరమైన పోషకాలు, ఖనిజాలు, జీవక్రియ పదార్థాలు సమృద్ధిగా అందిస్తాయని ఆయన వివరించారు. ఇది మొక్కలను శిలీంద్ర, పురుగు వ్యాధుల నుంచి రక్షించడమే కాకుండా పిచికారీ చేసినప్పుడు ఆ ద్రావణం ఆకుల పై సమానంగా పాకేలా చేస్తుందని చెప్పారు. సూర్యపుత్రను జీవా మృతం, వానపాముల ద్రవం, గుడ్డు ద్రావణం, చేపల సారం వంటి సహజ ఎరువులతో కలిపి వాడితే పంటలు మరింత ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. దేశీ ఆవుల గోమూత్రం సేకరణ ద్వారా రైతులకు తయారీ ప్రక్రియ ద్వారా మహిళలకు నిరుద్యోగ యువ తకు ఉపాధి లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశీ గోవుల సంరక్షణతో పాటు ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే సూర్యపుత్ర లక్ష్యమని డాక్టర్ రామిశెట్టి శివశంకర్ స్పష్టం చేశారు.






## అఖిల భారతీయ యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం

– హాజరైన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం పుట్టపర్తి సాయిరాం ఫంక్షన్ హాల్ వద్ద ఆదివారం సత్యసాయి జిల్లా మొట్టమొదటి అఖిల భారతీయ యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ్ సంఘం అధ్యక్షులు లాక వెంగల రావు , రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జాతియ యాదవ సంఘం నాయకులు అన్నా రామచంద్ర యాదవ్, జిల్లా యాదవ్ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప , యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య , రాష్ట్ర యాదవ్ సంఘం ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధకృష్ణ, సత్యసాయి జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ప్రమాదకరంగా మల్లాపురం తండా రహదారి

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో మల్లాపురం తండా గ్రామం కు వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది మల్లాపురం తండానుండి రాయదుర్గం 8 కిలోమీటర్ దూరం ఉంది ఈ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహన రాకపోకలకు ప్రయాణకులకు ప్రమాదకరంగా మారిందని ఇలా ఉంటే అతిగా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు మా గ్రామం వైపు కన్నెత్తి చూడరని కర్ణాటక ప్రాంతం పరిధిలో మారుమూల ప్రాంతంలో ఉండడంతో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని రహదారికి ఇరువైపులా పెరిగిన కంప



చెట్లనుతొలగించి ప్రయాణకులకు ప్రమాదం కాకుండా చూడాలని ఆ గ్రామస్తులు వాపోతున్నారు

## రాప్తాడులో అడుగడుగునా
# అక్రమ వెంచర్లు

- మామూళ్ల మత్తులో ప్రభుత్వాధికారులు
- అనుమతులు లేని వెంచర్లతో వినియోగదారులకు భవిష్యత్తులో కష్టాలు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్లతో యదేచ్ఛగా దందా చేస్తున్నారు అధికార పార్టీ నాయకులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు . మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా




నిబంధనలకు విరుద్ధంగా అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పి అమాయకులకు ప్లాట్లు అంటగడుతున్నారు . ఈ అక్రమ వింతలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదు అడిగే వారు లేకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు . ప్రధానంగా రాప్తాడులో జాతీయ రహదారి పక్కన , అయ్యవారిపల్లి రోడ్డు , స్మశానం సమీపంలో ,రాప్తాడు రైల్వే గేటు బ్రిడ్జి దగ్గర , వెంకటరమణ దేవాలయం సమీపంలో అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు గడిస్తున్నారు . నిబంధనల ప్రకారం ఒక వెంచర్ వేస్తే సామాజిక అవసరాల కోసం 10 % పంచాయతీ పెరున రిజిస్ట్రేషన్ చేయాలి అంతేకాకుండా అహుడ అప్రూవల్ తీసుకోవాలి ఇవేవీ లేకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మేల్కొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి . పంచాయతీల అభివృద్ధి పనులు జరగాలంటే అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు .

# నూతన ప్రభుత్వఉద్యోగులకు సన్మానం..

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్: నూతన కురుబ ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం, 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అరవేటి పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు ఆధ్వర్యంలో స్థానిక కనకదాస కల్యాణమండపం లో నిర్వహించారు. మంత్రి సవిత, ఎంపీ బికె పార్థసారథి పాల్గొన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఎంతో క్రమశిక్షణతో చదివి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఓర్పు సహనము కష్టాలను ఎదుర్కొని అహర్నిశలు చదివి ఈరోజు సమాజంలో గౌరవప్రదమైన ఉద్యోగాలు సాధించిన మీరు మన సమాజానికి మన కురుబ కులానికి సేవ చేస్తూ అందరి మన్ననలు పొందాలని, భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని, సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని ఇటీవల ఎస్సై, పోలీస్ ఉద్యోగాలు సాధించిన ఏడు మంది ఎస్ఐలకు 30 మంది కానిస్టేబుల్ ఉద్యోగులకు సూచించారు. అలాగే ఇటీవల మెగా డీఎస్సీ 2025 నందు ఎంపికైన 50 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు తరగతిగది నాలుగోడల మధ్య మన దేశ భవిష్యత్తు నిర్మితం అవుతుందని అలాంటి అవకాశం మీకు ఉందని మీరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు మంచి విద్యను బోధించి మంచి క్రమశిక్షణను సంస్కారాన్ని , మానవీయ విలువలను పెంపొందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తిదిద్దాలని సూచించారు. అలాగే ఎంబిబిఎస్, జేఈఈ లో మంచిర్యాంకులు సాధించిన విద్యార్థులకు మీరు పేద ప్రజలకు మంచి మెరుగైన వైద్యం అందించి సమాజంలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కురుబల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలని బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన బలహీనవర్గాలు సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సూచించారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి మాట్లాడుతూ.. ఈ పోటీ ప్రపంచంలో కురుబ విద్యార్థులు సాధించిన ఈ గొప్ప విజయం అందరికీ ఆదర్శం మరియు స్ఫూర్తిదాయకమని మీరందరూ సమాజానికి మన కురుబ కులానికి ఎంతో కొంత సేవ చేస్తూ సహాయ సహకారాలు అందిస్తూ కురుబ కులంలో ఐకమత్యాన్ని పెంపొందించాలని సూచించారు. కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన ఉద్యోగులకు 109 మందికి సన్మానం చేయడం గర్వించదగ్గ విషయమని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కొనియాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ.. ఇలా సన్మాన కార్యక్రమం పొందుతున్న ఉద్యోగులందరికీ శు






భాకాంక్షలు తెలియచేసారు. అన్ని రంగాలలో కురబ సామాజిక వర్గానికి చెందిన మనం అత్యుత్తమ ప్రతిభ కనపరచడం ఎంతో గర్వించదగ్గ విషయమని మాజీ మేయర్ రాగే పరుశురాం తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ.. ఇలాంటి సభను ఏర్పాటు చేయడం వల్ల కురుబలలో ఐక్యమత్యం పెరుగుతుందన్నారు. అలాగే కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు జిల్లా అధ్యక్షులు తుప్పటీశ్వరి, ప్రముఖ డాక్టర్ మహేష్, యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ పార్వతి, కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, కృష్ణమూర్తి,ఆవుల కృష్ణ,కాటమయ్య తదితరులు పాల్గొన్నారు. అందరూ కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఆ తర్వాత మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి ప్రజాప్రతినిధులు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కాలమానిని ఆవిష్కరించారు. ఆ తర్వాత కురువకుల బాంధవుల సమక్షంలో నూతనంగా ఎంపికైన ఎస్సైలు పోలీస్ కానిస్టేబుల్స్ మరియు మెగా డీఎస్సీ 2025 ఎంపికైన ఉపాధ్యాయులకు ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగులకు ప్రమోషన్ పొందిన ఉద్యోగులను సన్మానించాలని సదుద్దేశంతో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం వారి కర్తవ్యానికి నిదర్శనం అని అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమం మునుపెన్నడు చేయలేదని ఇదే మొదటిది అని, అన్ని పార్టీలనాయకులను ఒకేవేదిక మీదకు తీసుకురాగల శక్తి కురుబ ఉద్యోగులసంక్షేమ సంఘ నాయకులకే ఉందని వక్తలు కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ మంచి రుచికరమైనటువంటి భోజన సదుపాయాన్ని కల్పించిన రుచిస్ రెస్టారెంట్ అధినేత బండి వెంకటరమణ ని, మెమంటోస్ దాత నాగార్జున ని, సహాయాసహకారాలు అందించిన తుప్పటి ఈశ్వరయ్య ని పెద్దలు అందరూ ప్రశంసించారు. గతప్రభుత్వంలో ఉద్యోగం కోల్పోయిన ఎండి నాగభూషణం, జేఎన్టీయూ సూపరింటెండెంట్ గా తిరిగి పునర్ నియామకం చేయటానికి కృషి చేసిన మంత్రి సవితకు కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. తర్వాత మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి ప్రజాప్రతినిధులు ఉద్యోగులందరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అరవేటి పద్మావతి,జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు,గౌరవాధ్యక్షులు దండు వెంకటరాముడు, అడ్వైజరి కమిటీ చైర్మన్ రామకృష్ణ,ఉపాధ్యక్షులు బుల్లె ఆదినారాయణ, హరికృష్ణ, రుషింగమయ్య, జగన్నాథ్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శంకర్,సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, చిత్ర పుల్లయ్య,బి కె నారాయణ, జనార్ధన్,మహిళా అధ్యక్షురాలు బండి శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, వివిధ నియోజకవర్గాల కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని దూరం చేసే దివ్య ఔషధం నవ్వులే



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఒత్తిడి నిండిన సమాజానికి నవ్వులు దివ్యమైన ఔషధమని వక్తలు అన్నారు. ఆదివారం నగరంలోని వివేకానంద యోగ భవన్ వేదికగా జరిగిన హాస్యభారతి కార్యక్రమం ఆద్యంతం నవ్వులు పూయించింది. హాస్యరచయిత తరిమెల అమరనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యమానికి యోగకేంద్రం అధ్యక్షులు ఎం. రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మానవతా కో కన్వీనర్ సలీం మాలిక్, జనప్రియ కవి ఏలూరు యంగన్న, ద్విభాషా కవి జూటూరు షరీఫ్, సుధాకరమూర్తి, రియాజుద్దీన్, తెలుగు భాషా వికాస ఉద్యమ నాయకులు డాక్టర్ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రి, యోగకేంద్రం ప్రతినిధి దివాకర్, రచయితలు జీఎల్ఎన్ ప్రసాద్, టీవీరెడ్డి, జాఫర్ తదితరులు మాట్లాడారు. ఒత్తిడి నిండిపోతున్న ప్రస్తుత సమాజంలో పెద్ద ఎత్తున నవ్వుకునే సందర్భాలే కరువవుతున్నాయని ఆరోగ్యానందించే హాస్యభారతి నిర్వాహకులు అభినందనీయమన్నారు. మానసిక ఆనందాన్ని ఆస్వాదించే హాస్యభారతి వంటి కార్యక్రమాలు తరచుగా అన్ని చోట్ల జరగాలని వక్తలన్నారు. హాస్యభారతి నిర్వాహకులు రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రతి రెండో శనివారంతో పాటూ వివిధ ప్రత్యేక సందర్భాలలో హాస్యభారతి జరుగుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని హాస్యాన్ని అందరూ ఆస్వాదించడానికి హాస్యభారతిలో భాగస్వాములు కావాలన్నారు. అంతకు ముందు సాయిప్రసాద్, రమేష్ బాబు, ముత్యాలరెడ్డి, తులసీదాసు తదితరులు హాస్యప్రియులను కడుపుబ్బా నవ్వించారు. ఈ సందర్భంగా దశాబ్దాలుగా అందరిని నవ్విస్తున్న శ్రీధర్ను హాస్యభారతి పురస్కారాలనందించి సత్కరించారు.

## కడతద పల్లిలో విజన్ బిల్డింగ్ పై సభ్యులకు శిక్షణ



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 28:** మండల పరిధిలోని కడతద పల్లి గ్రామం నందు వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ హెచ్ నాగరాజు మరియు స్థానిక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యులకు విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ విజన్ బిల్డింగ్ అంటే గ్రామాలు లేక పట్టణాల మహిళల మరియు ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందించే విధంగా సభ్యులు తయారు కావాలని శిక్షణ తరగతులలో తెలియజేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా జరిగే శిక్షణ కార్యక్రమాలు, దీని ద్వారా గ్రామ స్థాయి విజన్ బిల్డింగ్ జరుగుతుందన్నారు. ఈ విజన్ బిల్డింగ్ ఏర్పాటుతో గ్రామ, పట్టణాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి, నిధుల వినియోగంపై శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలపై, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం పెంచడం.నిధుల సద్వినియోగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించడం ఒంటి విషయాలు తెలియజేశామన్నారు. దీని ద్వారా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలపై అవగాహన కల్పించుకోవచ్చు.సంక్షిప్తంగా, విజన్ బిల్డింగ్ ట్రైనింగ్ అనేది స్థానిక స్థాయి గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో భాగమైన ఒక వ్యవస్థ, దీనికి వెలుగు కార్యాలయాలు కేంద్రంగా నిలుస్తాయని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో కడతద పల్లి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎన్ఎస్‌యూఐ నరేష్ జన్మదిన వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సమన్వయకర్త నరేష్ యనుముల పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఆదివారం విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టిన లీడర్ నరేష్ యనుముల ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, అలాగే భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, నాయకులు చైతన్య ఆర్షన్ , పలు సంఘాల విద్యార్థి నాయకులు చంద్రశేఖర్ యాదవ్, కైలాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గురు శిష్యుల బంధం
## శ్రీరామ ఆంజనేయ బంధం

**తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరిని కలిసిన శిష్యుడు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్.**



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కదదరకుంట గ్రామ నివాసులైన తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ముచ్చటగా మూడవసారి కావడం మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు శ్రీధర్ చౌదరిని కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు, అలాగే అదే గ్రామానికి చెందిన బీసీ బడుగు బలహీన వర్గ అలకు చెందిన కురుబ సామాజిక వర్గం నాయకుడు జాతీయ పార్టీ అయిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కు గురువుగా భావించే, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని ఆదివారం అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ యందు మర్యాదపూర్వకంగా కలిసి రాజేష్ కు గురువుగారైన శ్రీధర్ చౌదరిని అభినందించారు, అలాగే శ్రీధర్ చౌదరి కూడా బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్ ను కూడా అభినందించారు. వీరిద్దరూ కలయికతో ఉరవకొండ నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖతులుగా ఉన్న గురు శిష్యుల అనుబంధం, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆశీస్సులు వీరిద్దరికీ ఉండడం, గతంలో జరిగిన ఎన్నికలలో మంత్రి గెలుపు కోసం అహర్నిశలు శ్రమ పడడం. ఎన్నికలలో దూసుకెల్లడం వారి అన్ని రకాల ప్రయత్నాలతో గెలుపు కోసం కృషి చేశారు. ఇద్దరు. ఇద్దరే అని కూడేరు మండల వ్యాప్తంగా గురు శిష్యుల అనుబంధం గురించి తెదేపా బీజేపీ నాయకులు వర్షం వ్యక్తం చేస్తుంటారు. ఏది ఏమైనా, ఎన్డీఏ కూటిమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో, ఆర్థిక శాఖ మంత్రి ఆదేశాలతో, ఇటు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి, జాతీయ పార్టీ భాజపా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జనసేన పార్టీ నాయకులతో కలిసి రాబోయే స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో విజయ్ దుందుభి మోగిస్తారని, మంత్రి పయ్యావుల కేశవ్ అండదండలు పుష్కలంగా ఉండడంతో రాబోయే స్థానిక ఎన్నికలు లో అభ్యర్థుల గెలుపులు సనాయిసముగా గెలిపించుకోగలరని పలువురు సీనియర్ రాజకీయ విశ్లేషకులు నుండి సమాచారం..

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా బిల్లు కుల్లాయప్ప



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మారుమూల గ్రామ మైన మద్దన్నగారిపల్లి చెందిన బిల్లు కుల్లాయప్ప భారతీయ జనతా మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా ఎంపిక య్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. మండలంలో అత్యంత వెనుకబడిన మారుమూల గ్రామం మద్దన్నగారిపల్లి చెందిన బిల్లు కుల్లాయప్ప క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ ఆశయాల సాధన పార్టీ పటిష్టతకు , విస్తరణకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం నేడు బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా నియమించడం అభినందనీయమని, పార్టీ కోసం కృషి చేసిన వారికి పార్టీ తగు ప్రాధాన్యత గుర్తింపు అందిస్తుందని తెలపడానికి ఈ నియామకం తెలుపుతోంది అని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుల్లాయప్ప కు అభినందనలు తెలియజేశారు. సామాన్య కార్యకర్తగా జిల్లా కార్యదర్శిగా పార్టీకి అందించిన సేవలను గుర్తించి తనపై ఈ బాధ్యత ఉంచిన పెద్దల నమ్మకం అభిమానం నిలుపుకునేలా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై బాధ్యత ఉంచి పదవి అందించిన బిజెపి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మిట్ట వంశీ, హరీష్ బాబు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ తదితరులకు ఈ సందర్భంగా కుల్లాయప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్పికుంటకు చేరిన కృష్ణ జలాలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి కృష్ణా జలాలు కూతవేటు లో ఉన్నదేవరచెరువు కు ఆదివారం కృష్ణా జలాలు చేరగా.. నీటిని డిఈ రెడ్డప్ప రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ నీటిని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని, రబి పంటలకు సాగుకు అనుకూలమైన టైం లో విడుదలవుతున్నా సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కృష్ణ జలాల రాకతో రైతులకి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఇచ్చిన హామీ మేరకు మండలంలోని పెద్ద చెరువులకు కృష్ణా జలాలు నిండుకుంటున్నాయి. మండల ప్రజలు ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.అనంతరం డిఇ ని మండల రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కెపి అంజనప్ప నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దండే రవి వాటర్ సెండ్ చైర్మన్, పాలగిరి భాష , మండెం వెంకటరమణ, చమన్ భాష ,కె, గంగులప్ప ,రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, రవి రైతులు పాల్గొన్నారు.

## కేరళలో నల్లమాడ వలస కూలి మృతి..

**– ఆర్థిక సాయం అందజేసిన డుంగావత్ రమేష్ నాయక్**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** బ్రతుకుతెరువు కోసం పరాయి రాష్ట్రమైన కేరళకి వలస వెళ్లి కుటుంబాన్ని సంరక్షించుకోవాలన్నా ఉద్దేశంతో నల్లమాడ మండలంలోని కుటాలపల్లితాండ గ్రామా నికి చెందిన రామునాయక్ అకస్మాత్తుగా మృతి చెందాడని, అక్కడ నుంచి మృతదేహాన్ని తీసుకురావడం కోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం. ఇదే విషయాన్ని గ్రామ స్తులు కుటుంబసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించి నారాయణస్వామినాయక్ ద్వారా రూ. 10వేలు రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు. పరాయి రాష్ట్రంలో మృతి చెందిన వలస కూలి కుటుంబమును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఆర్థిక సాయంకుటాలపల్లి తాండాకు చెందిన రామునాయక్ అనే వ్యక్తి బతుకు తెరువు కోసం కేరళ రాష్ట్రానికి వలసవెళ్ళి అక్కడ అకస్మాత్తుగా మరణిస్తే ఆయన మృతదేహాన్ని కేరళ రాష్ట్రం నుండి తమ స్వగ్రా మానికి తీసుకురావ డానికి తగిన ఆర్థిక స్థోమతలేక భాధపడతుండగా ఆ విషయం తెలుసుకుని తక్షణ సాయంగా తన వ్యక్తిగత కార్యదర్శి ద్వారా 10 వేల రూపాయలు అతని భార్య చేతికి డుంగావత్ రమేష్ నాయక్ ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని తండవాసులు డిమాండ్ చేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సి అండ్ ఐజి మిషన్ చర్చ్ 2026 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరించారు. రమణమ్మ, భారతీరెడ్డెమ్మ కుటుంబ సభ్యులు చర్చికి క్యాలెండర్ లను వితరణగా చర్చి పాస్టర్ రెవరెండ్ ఎం జి జయానందంకు అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ సమయం చాలా విలువైనదని ప్రతి నిమిషము ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాత కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.కార్యక్రమంలో చర్చి కార్యదర్శి రాజశేఖర్, చర్చి సభ్యులు ఎం యు రఘు కుమార్, బాలరాజు, ప్రభు కుమార్, భారతమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### పరువు హత్యల నివారణకు
## ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టాలి

**– ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్**



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న పరువు హత్యల నివారణ కోసం సుప్రీంకోర్టు చెప్పిన మార్గదర్శకాలు మేరకు ప్రత్యేక బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోపు ప్రవేశపెట్టాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎన్జీ హెూమ్ లోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో సుప్రీంకోర్టు కులాంతర వివాహాలు , మతాంతర వివాహాలు చట్టబద్ధమైనవని, దేశ శ్రేయస్సు కోసం, దేశ ఐక్యత కోసం అవి చాలా అవసరమని వ్యాఖ్యానించిందన్నారు. కులాంతర వివాహాల విషయంలో కుటుంబం గానీ ఆ కులం వారి సమ్మతి అవసరం లేదని చాలా స్పష్టం చేసిందనీ తెలిపారు. ముఖ్యంగా కులంతార వివాహాలు జరిగినప్పుడు ఎటువంటి హరాస్మెంటు ( వేధింపులు) కానీ హింసకు గాని కులాంతర వివాహాలు చేసుకున్న స్త్రీ పురుషుల పై జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. అయితే కొద్దిరోజుల క్రితం తమిళనాడులో,కడప జిల్లా లోని సంఘటనలు ప్రేమించిన అబ్బాయిని తక్కువ కులం వాడని నడిరోడ్డులో పరువు హత్య జరిగిందని , ఇలాంటి హత్యల నివారణకు.. ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత నెలకొందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు సురేష్ బాబు పాల్గొన్నారు.

### జిల్లా నూతన తెలుగుదేశం పార్టీ
## ఉపాధ్యక్షులకు ఘన సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక మాజీ జడ్పిటిసి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ ప్రస్తుత నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన రత్నమ్మకే నరసింహమూర్తి లకు వి అగ్రహారం పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి పూలమాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. కే నరసింహమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నాకు పార్టీ ఈ బాధ్యతలను అప్పగిస్తూనే ఉన్నది కానీ ఎప్పుడూ ఇలా వచ్చి పూలమాలలో వేసి శాలువాలు కప్పడం నేను ఈ సంస్కృతి చూడలేదని ఇలాంటివి నాకు ఇష్టం లేదని నాయకులతో హాస్యాస్పదంగా సంతోషాన్ని నాయకులతో పంచుకున్నారు. ఏది ఏమైనాప్పటికీ మండలంలోని అన్ని పంచాయతీల నాయకులు నామీద ఈ గౌరవాన్ని సుదీర్ఘకాలం పాటు కొనసాగించడం చాలా నాకే గర్వంగా ఉందని ఆయన పునరుద్ధరించారు. అనంతరం అగ్రహారం తెలుగుదేశం పార్టీ నాయకులు రత్నమ్మ కే నరసింహమూర్తిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ముందు ముందు ఇంకా మహెూన్నత పదవులను అవరోధించాలని కోరుకుంటున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనుంజయ, క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ సర్పంచ్ కృష్ణప్ప, మాజీ వైస్ సర్పంచి ఈరన్న, నాయకులు వసంత రాజ్, కృష్ణప్ప యాదవ్, తాలూకా ఎస్సీ సెల్ కార్యదర్శి ధనుంజయ, రామలింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెర సంక్షేమ సంఘం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణంలో ని శ్రీకంఠపురం వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రధానకార్యదర్శి పరిగి హనుమప్ప కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంగం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రంగప్ప ప్రసాద్ మాట్లాడుతూ వడ్డెర్లకి అనుచిత స్థానము కలిపించిన తెలుగుదేశం పార్టీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెదేపాకు ఎప్పటికి రుణపడి ఉంటామని కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఇది నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో వడ్డెరలకు రాబోవు కాలంలో మరింత ఉన్నత పదవులు పొందాలని చట్ట సభల్లో ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లు అవకాశం కలిపించాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ,బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ కి వడ్డెర సంఘం తరపున ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అశ్వతప్ప, దుర్గ నవీన్ ,నాగరాజు, గాద్రాలపల్లి వెంకటేష్, అక్కులప్ప, సునీల్ ,శివ ,గోవింద, నారాయణ స్వామి, గంగరాజు ,జయ చంద్ర ,రామాంజి, రాము ,జ్యోతి, కుమార్ ,వెంకటేష్, సోము, కిరణ్ పాల్గొన్నారు.

## యాదవులకు రాజకీయ
# ప్రాధాన్యం కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్

- యాదవులు రాజకీయంగా రాణించాలి

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనాభాలో దాదాపు 25 శాతం కలిగిన యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు సమిశిత స్థానం కల్పించాలని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు లాగా వెంకటరావు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలోని సాయి ఆరామం లో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలభారత యాదవ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ, జనాభా ప్రాతిపదికన యాదవులకు రాజ్యాధికారం కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో శ్రీకృష్ణ మందిరానికి, యాదవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. అన్ని పార్టీల నుంచి యాదవులు రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టి లతోపాటు బీసీలలోని అనేక కులాలను కలుపుకొని యాదవులు రాజకీయంగా అభివృద్ధి అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాలలో 3,4, శాతం ఉన్న కులాల వారు పదవులు పొందుతున్నారే కానీ బీసీలలో అత్యధిక జనాభా గల యాదవులు రాజకీయంగా ఎందుకు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో యాదవులకు రాజకీయంగా ఎటువంటి స్థానం లభించలేదని, తర్వాత వచ్చిన ప్రాంతీయ పార్టీలు నేడు కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి పార్టీ యాదవులకు రాజకీయంగా కాస్త అవకాశాలు కల్పించాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది యాదవులు ఉన్నారని, జనాభా ప్రాతిపదికన 25 అసెంబ్లీ స్థానాలు, నాలుగు పార్లమెంట్ యాదవులకు రావాల్సి ఉందన్నారు. యాదవులను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని రాజ్యాధికారం కల్పించడంలో విఫలం అవుతున్నారన్నారు. కేంద్రంలో యాదవులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి శ్రీకృష్ణ మందిరాలు నిర్మాణం చేయడానికి సహకరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాసి ప్రాతిపదికన యాదవులకు తగిన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ, ఈ సమావేశం ఏ రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, యాదవ కులం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎదగడానికి కృషి చేయాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాదవ కుల అభివృద్ధికి జాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, శ్రీకృష్ణ బలరాములుగా పనిచేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి మండలం నుంచి యాదవ కులస్తులు ఎన్నికలలో పోటీ చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ప్రతిభతో అన్ని రంగాలలో రాణించి యాదవ కులం అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. అనంతరం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో యాదవ కమ్యూనిటీ భవనంతో పాటు శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం నాయకులు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నరసింహ యాదవ్, కేశవయ్య యాదవ్, రామకృష్ణ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, గంగాధర్ యాదవ్, ఉమాపతి యాదవ్, రాజశేఖర్ యాదవ్, సాయినాథ్ యాదవ్, గోవింద్ యాదవ్, వెంకటేష్ యాదవ్, కిరణ్ యాదవ్, జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా వచ్చిన యాదవులు పాల్గొన్నారు.



## తిరుమలలో శరభయ్య యాదవ్
# విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- నరసింహ యాదవ్

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య యాదవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం పుట్టపర్తి సాయి ఆరంభంలో జరిగిన యాదవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో యాదవ కులానికి చెందిన శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో యాదవులకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి యాదవ భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. విశాఖపట్నంలో యాదవ భవనానికి ప్రభుత్వం 50 సెంట్లు స్థలం కేటాయించిందన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం యాదన్న పథకం అమలు చేయబోతుందన్నారు. యాదవులను చదువుకుంటున్న విద్యార్థులతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.



## అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో
# ఆనంద హేళ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం అమ్మఒడి వృద్ధాశ్రమంలో ఏ జి ఎస్ ఆర్ ఆర్గనైజేషన్ వారి సంకల్పంతో కొల్హాపూర్ అమ్మవారి కృపతో ఆలయ భజన బృందం వారు ప్రత్యేకంగా రెండు గంటల పాటు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏజీ ప్రమీలమ్మ వారి సౌజన్యంతో భజన కార్యక్రమం అనంతరం భోజన వితరణ గావించారు. కార్యక్రమంలో కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పాల్గొన్నారు.




## పెండింగ్ సమస్యలను
# తక్షణమే పరిష్కరించాలి..

### ఏపీటీఎఫ్ డిమాండ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి జి. పాతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్. సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు జిల్లా పూర్వ అధ్యక్షులు బి వెంకటేశులు హాజరై మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి తక్షణమే మినహాయించాలని ఇది ఆచరణకు విలుకాని విధంగా ఉందని పదవ తరగతి వందరోజుల శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు విద్యార్థులకు మానసిక వేదనకు గురి చేసేలా ఉందన్నారు. పబ్లిక్ హాలిడేస్ కూడా నిర్వహిస్తుండడం విద్యార్థులకు యాంత్రికంగా మానసిక ఒత్తిడిని కలుగజేస్తుందని ఉపాధ్యాయులకు తమ అనారోగ్య పరిస్థితులను వ్యక్తిగత పనులను చేసుకోవడానికి వీలులేకుండా నిర్వహించడం తగదని, అంతేకాకుండా పర్యవేక్షణ పేరుతో ఇతర డిపార్ట్మెంట్ల అధికారులను నియమించడం తగదన్నారు. కావున తక్షణమే వంద రోజుల శిక్షణ కార్యక్రమం పబ్లిక్ హాలిడేస్ నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం వందరోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు ఇంతవరకు సిసిఎల్ ఇవ్వలేదని, తక్షణమే మంజూరు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలైన 12వ పిఆర్సి నియామకం మధ్యంతర భృతి బకాయి పడ్డ డిఏలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ సంఘం అహర్నిశలు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజి లేని పోరాటాలు చేస్తుందని, సమస్య ఎక్కడో ఏపీటీఎఫ్ సంఘం అక్కడ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు డేనియల్, నాగరాజు, మోహన్ రెడ్డి, బొమ్మయ్య, రామాంజనేయులు, నరేష్ కుమార్, సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి, లక్ష్మీప్రసాద్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు




## ఉపాధ్యాయ జట్టుకు ఘన సన్మానం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్
# త్వరలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్** :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లీప్ క్రికెట్ పోటీలలో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి సత్తా చాటిన బ్రహ్మసముద్రం ఉపాధ్యాయ జట్టును ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ కార్యాలయంలో జరిగిన ఈ ఘన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుందుర్పి ఎంఈఓ తిప్పేస్వామి, మరియు ఉపాధ్యాయులు అశోక్ కుమార్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు మెమెంటోలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. విజయకేతనం ఎగురవేసిన జట్టుకెప్టెన్ ఎం బి హరి క్రిష్ణ నాయకత్వంలో జట్టు సభ్యులు సమష్టి కృషితో ఆడి జిల్లా స్థాయి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బోధనతో పాటు క్రీడల్లోనూ ఉపాధ్యాయులు రాణించడం గర్వకారణమని, ఇది విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సత్కారం పొందిన జట్టు సభ్యులు:హరి క్రిష్ణ (కెప్టెన్) మహేష్ కుమార్ (వైస్ కెప్టెన్)జగదీశ్ కుమార్, రామాంజినేయులు, రఘునాథ్. విజయ్ కుమార్, శశి కుమార్, . రాజశేఖర్విశ్వనాథ్, హుస్సేన్ సాహెబ్, చంద్ర శేఖర్ ప్రవీణ్ కుమార్, కార్తిక్, చంద్ర శేఖర్, చంద్రమౌళి

**రాష్ట్రస్థాయికి ప్రయాణం**

జిల్లా స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన బ్రహ్మసముద్రం జట్టు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైందిరాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లిఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, సభ్యులు తిప్పేస్వామి, లక్ష్మన్న, ఆది ఆంధ్ర తిప్పేస్వామి, మురళి, అజయ్, మరియు మిత్రులు శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.